వ్యా.—జలేతి. జడాశయస్య మందబుద్ధేః - అజ్ఞస్యేతి యావత్ - హృదయే మనసి ఉత్పన్నః కామః విషయాభిలాషః 'బహ్వ్యోర్బహుళాః వో తోగుణవచనా' దితి ఙీష్ప్రత్యయః-క్షపాః రాత్రీః ప్రాప్తోఽపి బహుదివసాను భూతోఽపి భోగతః అనుభవాద్ధేతోః క్షయం నాశం నయాతి-నజాతు కామః కామానా ముపభోగేన శామ్యతీతి భావః. కథం?సోమ శ్చంద్రమా ఇవ.సోఽపి జలాశయస్య సముద్రస్య హృదయే మధ్యే ఉదితః నభః గగనం గతః నభోగతః బహ్వీః క్షపాః ప్రాప్తోపి - బహ్వీషు రాత్రిషు ప్రకాశమానో పీత్యర్థః-క్షయం కళాహీనత్వం యాతి-కృష్ణపక్ష ఇతి శేషః.

టీ. జడాశయస్య=మందబుద్ధిగలపురుషునియొక్క, హృదయే = మనస్సునందు, ఉదితః=పుట్టినట్టి, కామః=విషయములందలియభిలాష, బహ్వీః=మిక్కిలియైనట్టి, క్షపాః =రాత్రులను, ప్రాప్తః=పొందినప్పటికిని (అనఁగా అనుభవింపఁబడినప్పటికిని), భోగతః= అనుభవహేతువువలన, క్షయం=నాశమును, న యాతి=పొందదు.

అర్థాంతరము. జలాశయస్య = సముద్రముయొక్క, హృదయే = మధ్యమందు, ఉదితః=పుట్టి, నభోగతః=ఆకాశమునుబొందిన, సోమః=చంద్రుఁడు, బహ్వీః=అనేకములైన, క్షపాః=రాత్రులను, ప్రాప్తోఽపి=పొందినవాఁడైనను (అనఁగా ప్రకాశమానుఁడైనను), క్షయం=కలాహీనత్వమును, యాతి=పొందుచున్నాఁడు.

తా. సముద్రమధ్యమం దుదయమై యాకాశమును బొందినచంద్రుఁ డనేకరాత్రులందు ప్రకాశమానుఁడైనను కృష్ణపక్షరాత్రులం దెవ్విధముగాఁ గళాహీనత్వమును బొందునో, అట్లు మందబుద్ధియగువాని హృదయమందు జనించినకామవికారము, అనేకరాత్రులు భోగించినను ఆభోగమువలన కామము నాశము కాదు. లడలకభేదముగనుక జలాశయమనుచోట జడాశయ మనియు నగును. కామాసక్తిగలవాఁడు కామముచేతనే శాంతుఁడుకాఁడు. ఏలనఁగా మండుచుండునగ్నిని శాంతపఱచవలయు నేని నీళ్ళచే చల్లార్పవలయునుగాని తైలాదులచే నార్పఁదరముగాదు.

శ్లో. క్షీణస్నేహో నిశాన్తేషు ముఞ్చం స్స్వాం జనసంహతిమ్,
ఆత్మన్యాత్తరుచి ర్యోగీ నిర్వాణం యాతి దీపవత్. ౩౦

వ్యా.—క్షీణేతి. నిశాంతేషు బహువచనసామర్థ్యాత్ గృహాదిషు - యథాహ భగవాన్ పాణినిః-'అర్ధర్చాః పుంసి చే'తి.ని.''నిశాంతవస్త్యసదనభవనాగారమందిర'' మిత్యమరః. క్షీణస్నేహః మమతారహితః స్వాం స్వకీయాం జనసంహతిం పుత్రాదివర్గం ముంచన్ సంత్యజన్ - అన్యథా దుస్త్యజత్వా త్సంసారస్యేతి భావః. ఆత్మని పరస్మిన్ వస్తుని. ఆత్తరుచి స్స్వీకృతప్రీతి రితి.యోగీ ధ్యాననిష్ఠః. ని. ''యోగ స్సన్నహనో

పాయధ్యానసంగతియుక్తి” ష్విత్యమరః. నిర్వాణం మోక్షం యాతి. ని. “నిర్వాణం నిర్వృతౌ మోక్షే వినాశే గజమజ్జనే” ఇతి విశ్వః. కథం? దీపవత్ దీప ఇవ తేన తు ల్యమిత్యాదినాపతిః సోఽపి నిశాంతేషు రాత్య్రవసానేషు క్షీణస్నేహో నష్టతైలః. ని. “తైలే చ సౌహృదే స్నేహ” ఇతి కోశః. స్వాం జనసంహతిం స్వస్య కజ్జలసమూహం ముంచన్ ఆత్మని స్వస్మిన్నేవ ఆత్తరుచిస్సంకుచితతేజాస్సన్ నిర్వాణం నాశం యాతి తైలక్షయాద్దీపో వినశ్యతి.

టీ. నిశాన్తేషు=ఇండ్లు మొదలగువానియందు, క్షీణస్నేహః=మమకారహీనుఁడై, స్వాం=తనదైన, జనసంహతిం=పుత్త్రులు మొదలగు జనసమూహమును, ముఞ్చన్=విడుచు చుండువాఁడై, ఆత్మని=పరవస్తువునందు, ఆత్తరుచిః=పొందఁబడినయాసక్తిగల, యోగీ=ధ్యాననిష్ఠుఁడగువాఁడు, నిర్వాణం=మోక్షమును, యాతి=పొందుచున్నాఁడు.

అర్థాంతరము. నిశాన్తేషు-నిశా=రాత్త్రులయొక్క, అన్తేషు=కొనలందు-అనఁగా ప్రాతఃకాలములందు, క్షీణస్నేహః-క్షీణ=నాశమైన, స్నేహః=తైలము గలట్టియు, స్వాఞ్జనసంహతిం-స్వ=తనదియైన, అఞ్జన=కాటుకయొక్క, సంహతిం=గుంపును, ముఞ్చన్=విడుచునట్టియు, ఆత్మని=తనయందే, ఆత్తరుచిః-ఆత్త = సంకోచింపఁబడిన, రుచిః=తేజస్సుగల, దీపవత్ = దీపముంబోలె, (గృహాదులను పుత్త్రాదులను విడిచినయోగి) నిర్వాణం=మోక్షమును, యాతి=పొందుచున్నాఁడు.

తా. వేఁకువయందు తైలములేనిదియై కొడియందు కాటుకను విడుచుచు వెలుఁగును తనయందె యణఁచుకొని నాశమునుబొందు దీపమువలె గృహాద్యాసక్తిని వదలి పరమాత్మయం దభిరుచిగలయోగి మోక్షమును బొందుచున్నాఁడు. ౩౧

శ్లో. ప్రకృష్టజాతరూపశ్రీర్మానేన చ మహత్తరః,
ఏక ఏవ మహాక్షేత్రేషు భవేత్సర్వోత్తరో భువి. ౩౨

వ్యా.—ప్రకృష్టేతి. ప్రకృష్ట మధికం జాతా ఉత్పన్నా రూపస్య స్వభావస్య సౌందర్యస్య వా శ్రీశ్శోభా యస్య స తథోక్తః. ని. “రూపం స్వభావే సౌందర్య”ఇతి విశ్వః. జాతం జన్మభావే క్తః. ప్రకృష్టా జాతరూపయోః శ్రీర్యస్య తథోక్తః. మానేన అభిమానేన మహత్తరః, మహాభిమానవా నిత్యర్థః. ఏవం విధః ఏకః పురుషః న తు బహువః. భువి భూమౌ మహాక్షేత్రేషు పూజ్యతమేషు. ని. “మూర్త్యై పూజావిధౌ వర్ష్మ” ఇత్యమరః. సర్వోత్తరః సర్వోత్కృష్టో భవేత్. గుణాః పూజాస్థాన మితి భావః.

అన్యోఽప్యర్థః. ప్రకృష్టాజాతరూపస్య కాంచనస్య శ్రీశ్శోభా యస్య స తథోక్తః. మానేన పరిమాణేన మహత్తరః మహత్పరిమాణ ఇత్యర్థః. ఏక ఏవ అలంకారః భువి

భువి మహాశ్లేషు మహామూల్యేషు అలంకారేషు మధ్యే సర్వోత్తరః సర్వేభ్యో రజతాదిరచితా లంకారేభ్యోఽధికః భవేత్.

టీ. ప్రకృష్టజాతరూపశ్రీః- ప్రకృష్ట=అధికమానట్టుగా, జాత=పుట్టినట్టి, రూప =స్వభావముయొక్క (లేక సౌందర్యముయొక్క), శ్రీః=కాంతిగలట్టియు, మానేన= అభిమానముచేత, మహత్తరః=మిక్కిలియధికుఁడైనట్టియు, ఏకః=ఒకఁడైన పురుషుఁడు, భువి=భూమియందు, మహాశ్లేషు=పూజ్యులందు, సర్వోత్తరః = సర్వోత్కృష్టుఁడుగా, భవేత్ =అగుచున్నాఁడు. గుణవంతుఁడు పూజింపఁదగినవాఁడని భావము.

అర్థాంతరము. ప్రకృష్టజాతరూపశ్రీః- ప్రకృష్ట=శ్రేష్ఠమైన, జాతరూప = బం గారుయొక్క, శ్రీః=నిగ్గుగలట్టియు, మానేనచ=మహత్పరిమాణముచేతను, మహత్తరః= మిక్కిలి హెచ్చైనట్టి, ఏకఏవ = ఒకటేయైనట్టి అలంకారము, భువి = భూమియందు, మహాశ్లేషు=మిక్కిలివెలగలసొమ్ములలో, సర్వోత్తరః=అన్నిటిలోశ్రేష్ఠమైనది, భవేత్= అగుచున్నది.

తా. మంచిబంగరుచే నిగ్గుగలిగి తూనికయందు గొప్పదియై వెలగలుగువస్తువుల లో మేటియైన నొకయాభరణ మేతీరున అన్నిటిలోన మేటియైయుండునో,అట్లేచక్క నిసౌందర్యముచేత, లేక స్వభావముచేతఁ దనరి యభిమానముఁగలిగిన యొకపురుషుఁడే భూలోకమందు పూజ్యులలో మిక్కిలి శ్రేష్ఠుఁడగును. 32

శ్లో॥ నిర్ముక్తభోగశుచితా క్షమయా మూర్ధ్ని సన్నతిః,
మహిమ్నా చాప్యహీనత్వం న హ్యశేషస్య విద్యతే. 33

వ్యా.—నిర్ముక్తేతి.నిర్ముక్తైః నిశ్శేషత్యక్తైః భోగైస్సంగాదిభిః శుచితా శుద్ధత్వం క్షమయా క్షాంత్యా సహితా మూర్ధ్ని సన్నతిః తితిక్షా,నిరహంకారితా చేత్యర్థః.మహి మ్నా అమానిత్వాదిగుణేన అహీనత్వసంపూర్ణతా సమగ్రాభిమానాదిగుణవత్తేతియావత్. ఏతత్సర్వం గుణజాతం అశేషస్య అఖిలజనస్య న విద్యతే. గుణినో దుర్లభా ఇత్యర్థః.

అన్యోఽప్యర్థః. నిర్ముక్తః ముక్తకంచుకః స చాసౌ భోగశ్చ ఫణస్తేన శుచితా శుభ్రత్వం క్షమయా భూమ్యా మూర్ధ్ని సన్నతిః నమ్రతా మహిమ్నా భూదారక త్వాదిగుణమహత్త్వేన అహీనాం సర్వాణాం ఇనత్వం ప్రభుత్వం. ని. "ఇన స్సూర్యే ప్రభౌ" విత్యమరః. ఏతత్సర్వ మశేషస్య శేషవ్యతిరిక్తస్య న విద్యతే నాస్తి విద సత్తా యా" మితిధాతోర్లై వాదికా ల్లట్.

టీ. నిర్ముక్తభోగశుచితా - నిర్ముక్త=చక్కఁగావిడువఁబడినట్టి, భోగ=సంగాదుల చేత,శుచితా=పరిశుద్ధత్వము, క్షమయా = ఓర్పుచేతఁగూడిన, మూర్ధ్ని = శిరసునందు,

సన్నతిః=అహంకారము లేక యుండుటయు, మహిమ్నాచ=ప్రభావముచేతను, అహీన త్వం=నిండియుండుటయు, (ఇవియంతయు) అశేషస్య = ఎల్లవారికి, నవిద్యతే=కలుగదు. గుణవంతులు దొరకుట యరుదని భావము.

అర్థాంతరము. నిర్ముక్తభోగశుచితా - నిర్ముక్త=పొరవిడినట్టి, భోగ=పడిగెచేత, శుచితా=తెల్లదనమును, క్షమయా=భూమిచేత, మూర్ధ్ని=తలయందు, సన్నతిః=నమ్రత్వమును, మహిమ్నా = భూధారణాదిగుణమహత్త్వముచేత, అహీనత్వం - అహి=సర్పములయొక్క, ఇనత్వం=దొరతనమును, (ఇవియంతయు) అశేషస్య=శేషసర్పము కానిదానికి, న విద్యతే=కలుగదు.

తా. పొరయూడి తెల్లనైన పడిగెలును భూమినివహించియుండు సర్వరాజత్వము మొదలగు గుణాధిక్యమును ఆదిశేషుఁడను సర్పమున కొకనికే యేవిధమునఁ గలిగియున్నదో, అట్లే విషయాసక్తియుఁ గర్వమునులేక, ఓర్పు మొదలగుసద్గుణములు అందఱకుఁ గల్గియుండక యొకొకనికే గలిగియుండును. 33

శ్లో. అమన్దతరవార్యస్త్రధారాహతమహీభృతః,
చిత్రచాపధరా వీరా విద్యోతంతే ఘనా ఇవ. 34

వ్యా.—అమందతరేతి. అమందతరం తీక్ష్ణతరం వారణస్వభావం వారి తచ్చ తదస్త్రంచ తస్య ధారా తయా హతాః మహీభృతః, రాజానో యేషాం తేయద్వా-అమందా తీక్ష్ణా తరవారేః ఖడ్గస్య అస్త్రస్య చ ధారా తయా హతాః మహీభృతో రాజానో యేషాం తే తథోక్తాః, చిత్రచాపధరాః నానావర్ణధనుర్ధరాః, నానావర్ణ రత్నప్రత్యుప్తత్వా చ్చాపానాం చిత్రతా బంహీయ స్యాహవేఽపి అద్భుతధనుర్ధరాః వీరాః పరాక్రమిణః విద్యోతంతే విరాజంతే. కథంభూతా మేఘా ఇవ. తేఽపి అమందతరయా అతిబహుళయా వారి జల మేవ అస్త్రం తస్య ధారయా ప్రవాహేణ హతాః ఘాతాః మహీభృతః పర్వతా యై స్తే తథోక్తాః చిత్రచాపధరాః ఇంద్రధనుష్మంతః తథాభూతా స్సంతః విరాజంతే.

టీ. అమన్దతర...భృతః-అమన్దతర=మిక్కిలితీక్ష్ణమైన, వారి=నిరోధించు స్వభావముగల, అస్త్ర = ఆయుధములయొక్క, ధారా=వాడిచేత, హత=కొట్టఁబడిన, మహీభృతః=రాజులుగల (లేక, అమన్ద=తీక్ష్ణమైన, తరవారి = ఖడ్గముయొక్కయు, అస్త్ర=ఆయుధముయొక్కయు, ధారా=వాడిచేత, హత=కొట్టఁబడిన, మహీభృతః=రాజులుగలట్టియు), చిత్రచాపధరాః-చిత్ర=పలువన్నెలుగల, చాపధరాః=విండ్లనుధరించునట్టి, వీరాః=వీరపురుషులు, విద్యోతంతే=మెఱయుచున్నారు.

అర్థాంతరము. అమన్దతర......భృతః - అమన్దతర = మిక్కిలి యెక్కువైన, వారి=నీరనెడి, అస్త్ర=ఆయుధముయొక్క, ధారా=ధారచేత (ప్రవాహముచేత), హత =దూశొనిపోయిన, మహీభృతః=పర్వతములుగలట్టియు, చిత్రచాపధరాః=నానావర్ణములు గల ఇంద్రధనుస్సునుధరించినట్టి, ఘనాఇవ=మేఘములవలె, (శత్రువులను ఖండించుశక్తి గలవీరపురుషులు) విద్యోతంతే=వెలుఁగుచున్నారు.

తా. మిక్కిలి జలప్రవాహముచే వంకలుగాఁజేయఁబడిన పర్వతములుంగలిగి రత నపువిల్లును ధరించిన మేఘములవలె, యతితీక్ష్ణములైన యాయుధములచే పరరాజులను గొట్టి మణిఖచితములగుట ననేక వర్ణములచే వెల్గుచున్న విండ్లనుధరించిన పోటరులు ప్రకాశించుచుందురని భావము.

శ్లో. నిశాత మసి మూఢం ద్రాక్కరేణోల్లాసయన్ రిపోః,
కబన్ధోత్థాపకో రాజా రాజతే జలధే రివ. 38

నిశాతమితి. నిశాతం తీక్ష్ణం కరేణ హస్తేన ఊఢం ధృతం అసి మాయుధం ద్రాక్ శీఘ్రం. ని. "ద్రాఙ్మంక్షు సపది ద్రుత" మిత్యమరః. ఉల్లాసయన్ చాలయన్ హర్షాదితి శేషః. రిపోః ఏకవచన మతంత్రం రిపూణామిత్యర్థః. కబంధః శిరోరహితః కాయః. ని. "కబంధోఽస్త్రీ క్రియాయుక్తమపమూర్ధకళేబర" మిత్యమరః. సముత్థాపయతి తథోక్తః. తిష్ఠతే ర్ణ్యంతా "దర్తిహ్రీ" త్యాదినా పుగాగమః. రాజా నృపతిః రాజతే ప్రకాశతే రణశూరో నృపోత్తమ ఇతి భావః. కథం? జలధేః సముద్రస్య కబంధోత్థాపకః జలసంవర్ధకో రాజా చంద్రమా ఇవ. ని. "రాజా ప్రభౌ నృపే చంద్రే యక్షే క్షత్రియశక్రయోః" రితివిశ్వః. సోఽపి నిశాతమసి నిశాయాః కృష్ణపక్ష రాత్ర్యాః తమస్యంధకారే మూఢం వ్యాపారాక్షమం లోక ప్రాణివర్గం ద్రాక్ సపది-ఉదయసమయ ఏవేత్యర్థః. కరేణ కిరణజాలేన ఉల్లాసయన్ సంతోషయన్ రాజతే ప్రకాశతే.

టీ. నిశాతం=చురుకైనట్టియుఁ, కరేణ=హస్తముచేత, ఊఢం = ధరింపఁబడిన, అసిం=కత్తిని, ద్రాక్=త్వరితముగా, ఉల్లాసయన్ = జళిపించుచు, రిపోః=శత్రువుల యొక్క, కబన్ధోత్థాపకః-కబన్ధ=మొండెమును, ఉత్థాపకః=ఎత్తుచుండు, రాజా=రాజు, రాజతే=తేజరిల్లుచున్నాఁడు.

అర్థాంతరము. నిశాతమసి-నిశా=రాత్రియొక్క, తమసి=చీఁకటియందు, మూఢం =కన్నులుకానని జనమును, కరేణ=కిరణములచేత, ద్రాక్=శీఘ్రముగా, అనఁగా ఉద యమందే, ఉల్లాసయన్ =సంతసింపఁజేయుచుండు, జలధేః=సముద్రముయొక్క, కబన్ధ

ర్థాపకః=నీటిని పొంగఁజేసెడు, రాజేవ = చంద్రుఁడో యనునట్లు, (యుద్ధరంగమున శత్రువులను దునుమాడురాజు) రాజతే=ప్రకాశించుచున్నాఁడు.

తా. కృష్ణపక్షరాత్రులందు జడంబగులోకమును తనకిరణములచేత ఉదయకాలమందె సంతసింపఁజేయుచు సముద్రము నుప్పొంగఁజేయు చంద్రునివలె, వాఁడియైన కత్తిని తనచేతిచే జళిపించుచు యుద్ధరంగమందు శత్రువులశిరస్సులను ఛేదింపుచునుండు రాజే ప్రకాశించుచున్నాఁడు. అనఁగా పరాక్రమవంతుఁడగు రాజే రాజనఁబడునని భావము. చంద్రుఁడుదయముకాఁగా సముద్రము పొంగుట ప్రసిద్ధము. 35

శ్లో. మణయ స్సుధియ శ్చాఽపి నిసర్గో దగ్ర తేజసః,
అన్తస్త్రాసేన నిర్ముక్తా రాజ్ఞాం స్యుర్హృదయఙ్గమాః. 36

వ్యా.—మణయ ఇతి. నిసర్గేణ స్వభావేన ఉదగ్ర ముత్కృష్టం తేజః ప్రకాశః యేషాం తే మణయః మరకతాదయః అంతఃమధ్యే త్రాసేన దోషేణ నిర్ముక్తాః,నిర్దోషాశ్చేత్యర్థః. ని. "త్రాస స్స్యా ద్భయదోషయో" రితి విశ్వః. రాజ్ఞాం నృపాణాం. హృదయంగమాః హృద్యాః స్యుః.'గమే స్సు'పీతి ఖశ్ ప్రత్యయః. 'అరుర్ద్విషే' త్యాదినాముమాగమః. రాజయోగ్యా భవేయు రిత్యర్థః. సుధియో విద్వాంసోఽపి నిసర్గేణ ఉదగ్రం తేజః పరావమానాసహిష్ణుత్వలక్షణం యేషాం తే తథోక్తాః "అధిక్షేపాద్యసహనం తేజః ప్రాణాత్యయేపిచే"తి తల్లక్షణం. అంతర్హృదయే త్రాసేన భీత్యా నిర్ముక్తాః భీతిరహితా శ్చే ద్రాజ్ఞాం ప్రభూణాం హృదయంగమాః ప్రియా స్స్యుః. రాజసమీపవర్తినా పురుషేణ దుష్టేన న భవితవ్య మిత్యర్థః.

టీ. నిసర్గోదగ్రతేజసః=నిసర్గ = తనంతనగలిగిన, ఉదగ్ర=శ్రేష్ఠమైన, తేజసః=కాంతిగల, మణయః=రత్నములు, అన్తః=మధ్యమందు, త్రాసేన=త్రాసమను దోషముచేత, నిర్ముక్తాః = విడువఁబడినవియై, రాజ్ఞాం=రాజులకు, హృదయఙ్గమాః=మనోహరములుగా, స్యుః=అగుచున్నవి.

అర్థాంతరము. సుధియోఽపి = పండితులును, నిసర్గోదగ్రతేజసః = స్వభావముచేతనే ప్రకాశించు పరాక్రమముగలవారై, అన్తః=మనస్సునందు, త్రాసేన=భయముచేత, నిర్ముక్తాః=విడువఁబడినవారై, రాజ్ఞాం = రాజులకు, హృదయఙ్గమాః=ప్రియులైనవారుగా, స్యుః=అగుచున్నారు.

తా. స్వభావజన్యమైన ప్రకాశముగల మరకతము మొదలగు రత్నములు త్రాసమనుదోషమునువిడిచి రాజుల కెవ్విధమున మనోహరము లగుచున్నవో, యట్టులె పండి

తులగువారు స్వభావముగా వెలుఁగుచు భయరహితులై రాజప్రియు లగుదురు. రాజ సమీపమందుండువాఁడు దుష్టుఁడు కాఁగూడదని భావము.

శ్లో. పశ్య న్మధ్యస్థయా దృష్ట్యా కామం ద్రుహ్యాన్త మప్యరిం,
అనఙ్గీకృత్య య శ్శామ్యే త్సత్య మీశ్వర ఏవ సః. ౩౭

వ్యా.—పశ్యన్నితి. యః పురుషః కామం యథేచ్ఛం ద్రుహ్యంత మపకుర్వం తం-'ద్రుహ జిఘాంసాయాం' దైవాదికాచ్ఛతృ అతఏవ అరిం శత్రుభూత మపి మధ్యస్థయా దృష్ట్యా అనంగీకృత్య అనభ్యుపగమ్య శామ్యేత్ శాంతో భవేత్. సపురుషః ఈశ్వర ఏవ దైవ మేవ. శమా దేత త్సంభవతీతి భావః.

అన్యోఽప్యర్థః. ద్రుహ్యంత మిషు విసర్జనేన ద్రోహం కుర్వంతం అతఏవ అరిం తం శత్రుభూతం కామం మదనం మధ్యస్థయా దృష్ట్యా ఫాలలోచనేన పశ్యన్నసంగీకారో ద్రుహ్యతః తస్యా స్థిరీకరణం - అభూతతద్భావే చ్విప్రత్యయః. సమర్థః, దగ్ధం పర్యాప్త ఇతి యావత్. భవే దితి శేషః-యద్వా తం కామ మనంగీకృత్య భస్మావశేషం కృత్వా శామ్యేత్ తతోఽక్రోధా ద్విరమేత్ స ఈశ్వరః త్రిలోచన ఏవ సత్యం నిశ్చితం. పురా కిల భగవాన్ త్రిలోచనః మదనం ఫాలలోచనేన దదాహేతి శ్రూయతే.

టీ. యః=ఏపురుషుఁడు, కామం = ఇచ్ఛానుసారముగా, ద్రుహ్యాన్తం=అపకారమును జేయుచుండువాఁడు గనుకనే, అరిం=శత్రువునైనను, మధ్యస్థయా=తటస్థమైన, దృష్ట్యా=చూపుచేత, అనఙ్గీకృత్య=అనుసరించక, శామ్యేత్ = శాంతుఁడగుచున్నాఁడో, సః= వాఁడు, ఈశ్వరఏవ=దైవమే యగును.

అర్థాంతరము. ద్రుహ్యాన్తం=బాణప్రయోగముచే ద్రోహమొనర్చినవాఁడుగనుకనే, అరిం=శత్రువైన, కామం=మన్మథుని, మధ్యస్థయా = నొసలందుఁగల, దృష్ట్యా కంటిచేత (చూచుచు), అనఙ్గీకృత్య=అంగీకరింపక, (లేక, అనఙ్గీకృత్య=భస్మీకరించి) శామ్యేత్ =శాంతినిబొందెనో, సః=వాఁడు, ఈశ్వరఏవ=ఈశ్వరుఁడే యగును.

తా. ఏపురుషుఁడు తనయిచ్ఛవచ్చినటుల ద్రోహమును జేయుచుండు శత్రువునకు విరోధముగాని మైత్రిగాని చేయక తటస్థుఁడై శాంతిగలవాఁడగునో, వాఁడు తన కపకారముచేసిన మన్మథుని ఫాలనేత్రముచే దహించి శాంతినిబొందిన పరమేశ్వరునివలె వెలయును.

పూర్వము దక్షప్రజాపతికిని శివునకును కలహముగలిగినందున దక్షుఁడు శివునకు యజ్ఞమందు హవిర్భాగమియ్యక యజ్ఞముచేయఁగా వానిపుత్త్రియైన గౌరి యుచ

టికిఁబోయి అవమానితయగుటంజేసి యాశరీరమును విడిచి హిమవంతునికిఁ గూఁతురై పెరుఁగుచుండుకాలమున తారకాసురునిబాధకు తాళలేక దేవతలు పార్వతియందు కుమారస్వామిని గలిగించుటకై త్వరపడినవారై దక్షిణామూర్తిరూపమున హిమవత్పర్వతమున తపంబాచరించుచుండు పరమేశ్వరునకు కామవికారమును గలిగించుటకై మన్మథునిం బంపినంత, వాఁడు బాణమును వేయఁగా శివుఁడు ఫాలనేత్రముచే దహించెనని పురాణప్రసిద్ధము. 3౬

శ్లో. సుపార్థివైశ్చ పద్మైశ్చ సర్వతోముఖభూతిభిః,
ప్రసారితే మిత్రకరే త్యజ్యన్తే కోశసంపదః. 3౭

వ్యా.—సుపార్థివై రితి. సర్వతోముఖ స్సర్వత ఆగామిన్యో భూతయః సంపదః యేషాం తే తథోక్తాః తై స్సుపార్థివైః సద్రాజైః కర్తృభిః మిత్రకరే సుహృద్దస్తే. ని.'అథమిత్రం సఖా సుహృ' దిత్యమరః ప్రసారితే సతి,యోద్ధుమితి శేషః. కోశానాం ఖడ్గపిధానానాం సంపదః త్యజంతే.

అన్యోప్యర్థః. సర్వతోముఖ ముదకం తేన భూతిస్సంపచ్ఛాయా యేషాం తాని తథోక్తాని. ని. 'కబంధ ముదకం పాథః పుష్కరం సర్వతోముఖ' మిత్యమరః. పద్మైస్సరసిజైః మిత్రకరే తరణికిరణే. ని. 'ద్యుమణి స్తరణిర్మిత్రః, బలిహస్తాంశవః కరా' ఇత్యుభయత్రా ప్యమరః. ప్రసారితే సతి వ్యాప్నువతి సతికోశసంపదః కుట్మలసమృద్ధయః త్యజంతే ముచ్యంతే. ఉదితే సూర్యే పద్మాని వికసంతీత్యర్థః.

టీ. సర్వతోముఖభూతిభిః - సర్వతోముఖ = అన్నికడలనుండి వచ్చుచుండెడి, భూతిభిః=సంపదలుగల, సుపార్థివైః=చక్కనిదొరలచేత, మిత్రకరే=స్నేహితులచెయ్యి, ప్రసారితేసతి=చాపఁబడినదికాఁగా, కోశసంపదః=ధనసంబంధములు, త్యజన్తే=విడువఁబడుచున్నవి. (అనఁగా ధన మొసంగఁబడుచున్నది.)

అర్థాంతరము. సర్వతోముఖభూతిభిః-సర్వతోముఖ=జలముచేతఁగలిగిన, భూతిభిః=కాంతిసంపదలుగల, పద్మైః=తామరలచేత, మిత్రకరే=సూర్యకిరణము, ప్రసారితే సతి=వ్యాపించుచుండఁగా, కోశసంపద - కోశ=మొగ్గలయొక్క, సంపదః=సమృద్ధులు, త్యజన్తే=విడువఁబడుచున్నవి.

తా. నీటిచే నలరుచుండెడి తామరలు సూర్యకిరణములు వ్యాపించినపుడు తమ మొగ్గలను విరియఁజేయువిధంబున,నన్నిదిక్కులనుండిగలిగెడి సంపదగలరాజులు తమకు త్రమిలగువారుచెయిఁజాచిరేని తమధనమునొసంగుటకై బొక్కసమును విడుచుచున్నారు.

ఇచట వ్యాఖ్యానమందు స్నేహితులు యుద్ధముచేయుటకై చెయిఁజాపఁగా రాజులు కత్తియొరలను విడుచుచున్నారని వ్రాయఁబడినది; యది యసమంజసంబుగాఁ దోఁచుచున్నది. లేక, ప్రసారితే మిత్త్రకరే అనుచోట అమిత్రకరే అని పదవిభాగముచేసిరేని యది యొకవిధముగా అర్థము కావచ్చును. అయినను 'ఉపార్జితానాం విత్తానాం త్యాగ ఏవహి రక్షణమ్' అనియుండుటచేత సర్వతోముఖసంపద్విశేషణము సార్థకమాచున్నది. గనుక ఖడ్గపిధానత్యాగమునకంటె మిత్త్రులకై ధనత్యాగము మేలు గదా?

శ్లో. విశిష్టం సర్వభూతేభ్య శ్శ్రోతవ్యగుణవత్తయా,
న త్యజే ద్విభుతా నిత్య మాకాశమివ భూమిపమ్. 3౯

వ్యా.—విశిష్టమితి. శ్రోతవ్యాః శ్రోతుం యోగ్యా గుణా ఔదార్యాదయః తేఽస్య సంతీతి శ్రోతవ్యగుణవాన్ తస్యభావ స్తత్తా తయా హేతునా సర్వేభ్యో భూతేభ్యః ప్రాణిభ్యో విశిష్టం గుణిత్వా చ్ఛ్రేష్ఠం భూమిపం రాజానం కర్మ ఆకాశ మివ నిత్యం అనవరతం విభుతా ప్రభుతా ప్రభుత్వం కర్తృ న త్యజ్యతి. గుణినం రాజానం కదాపి లక్ష్మీ ర్నముంచతీ త్యర్థః. ఆకాశ మపి శ్రోతవ్యగుణ శ్శబ్దః తద్వత్తయా, శబ్ద గుణవత్తయేత్యర్థః. శబ్దగుణక మాకాశ మితి తార్కికాః. ఉపలక్షిత మితి శేషః. సర్వేభ్యో భూతేభ్యః పృథివ్యాదిభ్యో విశిష్టం పరమం మహత్త్వా త్సర్వత్రానుగతం నిత్య మవినాశి ఏవం విధమాకాశం కర్మ విభుతా వ్యాపకత్వం కర్తృ న త్యజతే.

టీ. శ్రోతవ్యగుణవత్తయా-శ్రోతవ్య=వినఁదగినట్టి, గుణవత్తయా=ఔదార్యాది గుణముకలుగు కారణముచేత, సర్వభూతేభ్యః = సమస్తప్రాణులకంటె, విశిష్టం = శ్రేష్ఠుఁడైనట్టి, భూమిపం=రాజును,నిత్యం=ఎల్లకాలము,విభుతా=ప్రభుత్వము, నత్యజేత్ =విడువదు.

అర్థాంతరము. శ్రోతవ్యగుణవత్తయా-శ్రోతవ్య=వినఁదగిన, గుణవత్తయా=గుణిభావముతోఁడఁగూడినదియై,సర్వభూతేభ్యః=పృథివిమొదలగు భూతములకంటె, విశిష్టం =అంతటనుబొందినట్టి, నిత్యం=నాశరహితమైన, ఆకాశమివ = బయలువలెనే, విభుతా =వ్యాపకత్వము, నత్యజేత్ =విడువదు.

తా. శబ్దగుణముతోఁడఁగూడుకొని సకలములయిన పృథ్వ్యాదిభూతములకంటె మహత్త్వనిత్యత్వాది ధర్మములుగల హెచ్చైనయాకాశము వ్యాపకత్వమును నెవ్విధమునవదలదో, అట్టులనే వినఁదగిన ఔదార్యాది సుగుణములు గలుగుటవలన, సకలప్రా

ణిపర్గమునకంటె శ్రేష్ఠుఁడయినరాజును ప్రభుత్వ మెప్పుడును విడువకయుండును. "శబ్ద గుణక మాకాశం, తచ్చైకం విభునిత్యం చ" అని తర్కశాస్త్రము. ౩౯

శ్లో. కాలే మృదుశ్చ తీక్ష్ణశ్చ నృపః స్యా ద్యది సూర్యవత్,
ఉదయః క్రియతే తస్య మణ్డలే నానురాగిణా. ౪౦

వ్యా:—కాల ఇతి. నృపః రాజా కాలే,ఏకస్మి న్నితి శేషః. మృదుః క్రౌర్య రహితః పున రన్యస్మి న్కాలే తీక్ష్ణః ఉదగ్రో యది స్యాత్, తస్య రాజ్ఞః మండలేన రాష్ట్రేణ దేశేనేతి యావత్. అనురాగిణా అనురాగవతా ఉదయః క్రియతే. రాజని ఉదగ్రే నీతిమృదౌ సతి ప్రజా అనురాగవత్యో భూత్వా రాజ్ఞోఽభ్యుదయం కుర్వంతీ త్యర్థః. 'మృదు శ్చ దవమ న్యేత తీక్ష్ణా దుద్విజతే జనః, తీక్ష్ణ శ్చైవ మృదు శ్చైవ ప్రజానాం స తు సమ్మతః.' కథం? సూర్యవత్ సూర్య ఇవ. సోఽపి కాలే తీక్ష్ణో మృదు, దర్శనీయః తస్య సూర్యస్య మండలేన తేజోలక్షణేన అనురాగిణా అనురాగవతా ఉదయః క్రియతే సూర్యమండలం రక్తవర్ణ ఉదేతి కర్మణి లడ్రూపం.

టీ. నృపః=రాజు, కాలే = ఒకకాలమందు, మృదుః = కోపములేనివాఁడును (మఱియొకకాలమందు) తీక్ష్ణః = క్రౌర్యముతోఁగూడినవాఁడును, స్యాద్యది=అగునేని, తస్య=ఆరాజునకు, అనురాగిణా=ప్రీతిగల, మణ్డలేన = రాష్ట్రముచేత, అనఁగా దేశమం దలిప్రజలచేత, ఉదయః=అభ్యుదయము, సూర్యవత్ = సూర్యునకువలెనే, క్రియతే = చేయఁబడుచున్నది.

అర్థాంతరము. సూర్యః = సూర్యుఁడు, కాలే=ఒకకాలమందు, (అనఁగా హి మకాలమందు) మృదుః=చల్లఁగా చూడఁదగినవాఁడును, కాలే=మఱియొకకాలమందు, తీక్ష్ణః=వేఁడిమిచేతఁ జూచుటకుఁగానివాఁడును, స్యాద్యది = అగునేని, తస్య=ఆసూర్యు నకు, అనురాగిణా ='ఎఱ్ఱనయిన, మణ్డలేన = బింబముచేత, ఉదయః=పుట్టుక, క్రియ తే = చేయఁబడుచున్నది.

తా. రాజగువాఁడు సూర్యునివలె నొకకాలమందు కోపములేనివాఁడును, మఱియొకకాలమందు కోపముగలవాఁడును అగునేని, యారాజునకు అనురాగముగల రాష్ట్రముచేత నభ్యుదయము గలుగఁజేయఁబడుచున్నది. "శ్లో. మృదుశ్చే దవమన్యేత, తీక్ష్ణా దుద్విజతే జనః, తీక్ష్ణశ్చైవ మృదుశ్చైవ ప్రజానాం సతు సమ్మతః" అనియుండు టచే, రాజు పూజ్యులందు మృదుస్వభావము గలవాఁడయి దుష్టులందు క్రౌర్యస్వభావము గలవాఁడయి యుండినచో వానికి జనులు ప్రీతిగలవారయి యుందురు. ౪౧

శ్లో॥ అనువేలం విహన్యంతే యస్య సిన్ధోరివోద్యమాః,
తం ప్రమథ్య శ్రియః కోఽపి విపక్షో భూభృదుద్ధరేత్. ౪౧

వ్యా.—అనువేలమితి. యస్య రాజ్ఞః ఉద్యమాః వ్యాపారాః అనువేలం ప్రతిక్షణం విహన్యంతే వినాశ్యంతే. శత్రుణేతి శేషః-తం రాజానం కోఽపి విపక్షః శత్రుభూతో భూభృత్ కర్తా. ని. 'ద్విడ్విపక్షాహితామిత్రదస్యుశాత్రవశత్రవః,' 'భూభృద్భూమిధరే నృప'ఇతి చామరః. ప్రమథ్య ప్రబాధ్య శ్రియః కోశాద్యాస్సంపదః ఉద్ధరే దపహరేత్. బుద్ధిహీనస్య రాజ్యం వినశ్యతీత్యర్థః. కస్యేవ? సింధోస్సముద్రస్యేవ. తస్యాపి ఉద్యమాః ఉచ్ఛ్వసనాదయః అనువేలం వేలాం మర్యాదాం అనులక్షీకృత్య విహన్యంతే. తం సముద్రం కోఽపి విపక్షః విగతగరుత్, మందరాద్రిరిత్యర్థః. ఇంద్రేణ లూనపక్షత్వా ద్విగతపక్షత్వ మస్యేతి భావః. ప్రమథ్య మథిత్వా శ్రియః రమాద్యాస్సంపదః ఉద్ధరేత్. ప్రకాశయే దిత్యర్థః.

టీ. యస్య=ఏరాజుయొక్క, ఉద్యమాః=ఉద్యోగములు, అనువేలం=కాలకాలమందును, విహన్యంతే=పగరచేత నశింపఁబడుచున్నవో, తం=ఆరాజును, కోఽపి=ఎవఁడయినను, విపక్షః=శత్రువయిన, భూభృత్=రాజు, ప్రమథ్య=బాధించి, శ్రియః = భండారము మొదలుగాఁగల సంపదలను, సిన్ధోరివ = సముద్రసంపదలనువలెనే, ఉద్ధరేత్=అపహరించును.

అర్థాంతరము. యస్య=ఏ, సిన్ధోః = సముద్రముయొక్క, ఉద్యమాః=ఉప్పెనమొదలగు వ్యాపారములు, అనువేలం=గట్టునుగుఱించి, విహన్యంతే = కొట్టఁబడుచున్నవో, తం=ఆసముద్రమును, కోఽపి = ఒకానొకటియయిన, విపక్షః = ఱెక్కలులేని, భూభృత్ = మందరపర్వతము, ప్రమథ్య=చిలికి, శ్రియః = అమృతము, లక్ష్మి, కామధేనువు మొదలగు సంపదలను, ఉద్ధరేత్ = ప్రకాశపఱుచును.

తా. ఏరాజుయొక్క ఆలోచనలన్నియు బయలుపడి పరరాజులచే చెఱుపఁబడుచున్నవో, అట్టిరాజును ఎవఁడయిన నొక శత్రురాజు బాధించి వాని ఐశ్వర్యములను, ఉప్పెనచేత తీరముల నాక్రమించు సముద్రుని మందరపర్వతముమథనముచేసి అమృతము మొదలగువానిని యెత్తినచందమున నెత్తును.అనఁగా, బుద్ధిలేక ఆలోచనలనుబయలుపఱుచురాజు శత్రువుచే జయింపఁబడును.

శ్లో. ఆక్రమ్య యస్య దోర్దండ మరిచక్రం ప్రకాశతే,
ప్రాప్నోతి పురుషో లోకే సవైకుణ్ఠఇతిప్రథామ్. ౪౨

వ్యా.—యస్య రాజ్ఞః దోర్దండం, భుజబల మిత్యర్థః. ఆక్రమ్య అరిచక్రం శత్రుసమూహః కర్తృ ప్రకాశతే. ఉత్కర్షేణ వర్తత ఇత్యర్థః. స పురుషః లోకే కుంఠః శత్రువిజయాదావక్షమ ఇతి ప్రథాం ఖ్యాతిం ప్రాప్నోతి. ని.'కుంఠో మందః క్రియా' స్విత్యమరః. అత్ర వై శబ్దః పాదపూరణే.

అన్యోఽప్యర్థః. యస్య హరేః దోర్దండం భుజదండం ఆక్రమ్య ఆశ్రిత్య, అధిష్ఠాయే త్యర్థః.అరాణి అంగాని శకటాదీని అస్య సంతీ త్యరి.ని.'అరం శీఘ్రే చ చక్రాంగ' ఇతి విశ్వః. తచ్చక్రం సుదర్శనం ప్రకాశతే. స ప్రసిద్ధః పూర్ణత్వా త్పురిశయానా ద్వా పురుషః భగవాన్ లోకే జగతి వైకుంఠః విష్ణు రితి ప్రథాం ఖ్యాతిం ప్రాప్నోతి. సాకారతయా భగవత శ్చక్రపాణిత్వా దితి భావః.

టీ. యస్య=ఏరాజుయొక్క, దోర్దండం=దండమువలెనుండు భుజమును (అనఁగా బాహుబలమును), ఆక్రమ్య = స్వాధీనపఱుచుకొని, అరిచక్రం=శత్రుసముదాయము, ప్రకాశతే=వెలుఁగుచున్నదో, సఃవై=ఆ, పురుషః = మనుష్యుఁడు, కుణ్ఠ ఇతి=సామర్థ్యములేనివాఁడని, లోకే=జగత్తునందు, ప్రథాం=ప్రఖ్యాతిని, ప్రాప్నోతి = పొందుచున్నాఁడు.

అర్థాంతరము. యస్య=ఏవిష్ణువుయొక్క, దోర్దండం=భుజదండమును, ఆక్రమ్య =ఆశ్రయించి, అరిచక్రం-అరి=అరములను నవయవములుగల, చక్రం=చక్రాయుధము, ప్రకాశతే=వెలుఁగుచున్నదో, సః=అట్టిప్రసిద్ధిగల, పురుషః = భగవంతుఁ డగువిష్ణువు, లోకే=భువనమందు, వైకుణ్ఠఇతి = వైకుంఠుఁడని, ప్రథాం=ఖ్యాతిని, ప్రాప్నోతి = పొందుచున్నాఁడు.

తా. భుజపరాక్రమముచేత పరరాజులను జయింపక సామర్థ్యములేనివాఁడయి పరరాజులకు వశుఁడయియుండెనేని,యారాజు ప్రసిద్ధినొందఁజాలఁడు.మఱియు, 'అక్రమ్య-దోర్దణ్డం'అనియుండుటంబట్టి తనకేలును శత్రురాజున కూఁతకోలగా నిచ్చువాఁడనియు నర్థమగుటచే పరరాజులను హస్తలాఘవమిచ్చి సేవించువాఁడనియు ధ్వనిగలుగుచున్నది.

ద్వితీయార్థమున, ఇతరము లయిన శార్ఙ్గాద్యాయుధము లుండినను చక్రమే ముఖ్యాయుధముగాఁ గలవాఁడు విష్ణువని భావము. ఇచట, వై అనుపాదపూరణార్థకాక్షరమును నొకతటి జేర్చుకొనుటచేతను నొకతటి విడుచుటచేతను నర్థద్వయ మున్న కావ్యము బయియున్నది.

శ్లో. బలినా విద్విషే పుంసే పదం దీయేత చేద్భువి,
మహత్త్వం ప్రాప్య సోఽల్పోఽపి విక్రమేణ శ్రియం హరేత్.

వ్యా.—బలినేతి. బలినా బలవతాఽపి రాజ్ఞా విద్విషే శత్రుభూతాయ పుంసే పురుషాయ అన్యస్మై రాజ్ఞే భువి, స్వకీయాయా మితి శేషః. పదం స్థానం దీయేతచేత్ తర్హి శత్రు రల్పోఽపి, కోశాదిభి రితి శేషః. తై రేవ మహత్త్వం అతిశయం ప్రాప్య విక్రమేణ పురుషకారకరణేన శ్రియం కోశాదీన్ హరేత్. శత్రుపాలనం స్వవినాశాయ భవతీతి భావః.

అన్యోఽప్యర్థః. బలినా వైరోచనేన కర్త్రా విద్విషే పుంసే వామనరూపిణే హరయే భువి భూమౌ పదం చరణత్రితయసంమితం స్థానం దీయేత చేత్ సోఽల్పోపి వామనరూపోఽపి విక్రమేణ త్రివిక్రమావతారేణ మహత్త్వం మహాకారతాం ప్రాప్య శ్రియం రాజ్యలక్షణాం హరేత్ స్వీకుర్యాత్.

టీ. బలినా=బలముగలరాజుచేనయినను, విద్విషే=శత్రువయిన, పుంసే=పురుషునికొఱకు, భువి=తనభూమియందు, పదం=స్థానము, దీయేతచేత్=ఇయ్యఁబడినట్టయిన, సః=ఆశత్రువు, అల్పోఽపి=కోశాదులచే నల్పుఁడయినను, మహత్త్వం = గొప్పతనమును, ప్రాప్య=పొంది, విక్రమేణ=పరాక్రమముచేత, శ్రియం = భండారాదిసంపదను, హరేత్=అపహరించును.

అర్థాంతరము. బలినా=బలిచక్రవర్తిచేత, విద్విషే=శత్రువైన, పుంసే = వామనరూపుఁడయిన పురుషోత్తమునికొఱకు, భువి=భూమియందు, పదం = మూఁడడుగులంతనేల, దీయేతచేత్=ఇయ్యఁబడినట్లయిన, సః=ఆవిష్ణువు, అల్పోఽపి = వామనరూపుఁడయినను, మహత్త్వం=త్రివిక్రమత్వముచే గొప్పదనమును, ప్రాప్య=పొంది, శ్రియం=రాజ్యలక్ష్మిని, హరేత్=అపహరించును.

తా. రాజు తానుబలవంతుఁడయియుండి శత్రువు బలహీనుఁ డనియెంచి తనదేశమందు శత్రువునకు కొంచెము భూమి నిచ్చెనేని, యాశత్రువు కోశాదులచేత బలముగలవాఁడయి క్రమముగా పూర్వమునందు విష్ణువు బలిచక్రవర్తియొద్దకు వామనుఁడయి చని మూఁడడుగులనేలను యాచించి తోడనే మూఁడులోకములను ఆక్రమించినట్లు శత్రువు భూమినంతయును ఆక్రమించును. శత్రు వెంతచిన్నవాఁ డయినను కొంచెమైనను స్థలమియ్యరాదు. బలిచక్రవర్తిని వామనమూర్తి జయించినకథ భాగవతాదులందు ప్రసిద్ధము.

శ్లో. నళినానాం నృపాణాం చ శ్రియం హిమహతామపి,
మిత్రప్రతాపో భూయోఽపి వర్ధయత్యనిశోజ్జ్వలామ్. ౪౪

వ్యా.—నళినానామితి. హిమేన తుహినేన హతాం క్లిష్టాం, నిశాయాం రాత్రావుజ్జ్వలతీతి నిశోజ్జ్వలా సా న భవతీతి తథోక్తా. రాత్రౌ పద్మానామవికాసాదితి భావః. తాం నళినానాం పద్మానాం శ్రియం శోభాం భూయః పునః, ప్రభాత ఇత్యర్థః. మిత్రస్య సూర్యస్య ప్రతాపః తేజః కర్తృ వర్ధయతి. ఉదితే సూర్యే పద్మాని వికసంతీ త్యర్థః.

అన్యోఽప్యర్థః. అనిశం అనవరతం ఉజ్జ్వలతీతి సా తథోక్తా తాం మహతాం నృపాణాం శ్రియం కర్మ మిత్రాణాం సుహృదాం ప్రతాపః పౌరుషం కర్తా భూయోఽధికం యథాతథా వర్ధయతి. 'వృధువృధా'విత్యస్మాద్ధాతోర్హేతుమత్త్వా ల్లట్. నాసహాయ ముపేయా జ్జయశ్రీ రితిభావః.

టీ. హిమహతామపి - హిమ=మంచుచేత, హతామపి = క్లేశమునుబొందినట్టి, అనిశోజ్జ్వలాం=రాత్రులందు ప్రకాశింపని, నళినానాం=కమలములయొక్క, శ్రియం = కాంతిని, భూయోఽపి=మరల, అనఁగా ప్రాతఃకాలమందు, మిత్రప్రతాపః–మిత్ర= సూర్యునియొక్క, ప్రతాపః=తేజస్సు, వర్ధయతి = పెంపొందుచున్నది.

అర్థాంతరము. అనిశోజ్జ్వలాం - అనిశ=ఎల్లప్పుడును, ఉజ్జ్వలాం=ప్రకాశించునట్టి, మహతాం=గొప్పవారైన, నృపాణాం = రాజులయొక్క, శ్రియం=సంపదను, మిత్రప్రతాపః = స్నేహితులపౌరుషము, భూయః=అధికమానట్టుగా, వర్ధయతి = పెంపొందుచున్నది.

తా. మంచుచే పెంపుబాసి రాత్రులందు ప్రకాశింపని తామరలకాంతిని సూర్యకాంతి మరల ప్రాతఃకాలమందు వృద్ధిబొందించునట్లు, మహాత్ములగు రాజులసంపదలను సుహృదులు వృద్ధి బొందించు చున్నారు. సహాయసంపత్తిలేకయే జయలక్ష్మికలుగ నేరదని భావము. మంచునకును తామరలకును విరోధముగనుక, తామరలు రాత్రులందు ప్రకాశింపక తమకు హితకరమైన సూర్యప్రభయందు ప్రకాశించుట స్వభావసిద్ధము. ౪౪

శ్లో. స్వస్థానా దపరోప్యేత బలాత్పుంసా పరేణ యః,
అపారిజాతం న ప్రాహుః పార్థివం పాదపం చ తమ్. ౪౫

వ్యా.—స్వస్థానాదితి. యో నృపః పరేణ శత్రుభూతేన పుంసా పురుషేణ కర్త్రా స్వస్య స్థానాత్ రాజ్యలక్షణాత్ అపాదానాత్ బలాత్ సత్త్వాతిశయా ద్ధేతోః అపరోప్యేత స్వస్థానా దపరోప్యేత ఉన్మూల్యేత. పాదపం పాదం తురీయాంశం

పాతీతి పాదపః రాష్ట్రిక దేశపాలకః పార్థివం రాజానం అపారిజాతం అపగతశత్రు సమూహం న ప్రాహుః. సశత్రుక మే వాహు రిత్యర్థః. తం ప్రసిద్ధం పాదపం తరుం చ ఆపారిజాతం పారిజాతో దేవతరుః స న భవతీ త్యపారిజాతః తం న ప్రాహుః. అపి తు దేవతరు మే వాహురిత్యర్థః. యస్తరుః పరేణ పుంసా పరమపురుషేణ వాసుదేవేన స్వస్య స్థానాత్ స్వర్గలక్షణాత్ బలా దవరోప్యేత ఉన్మూల్యే తేతి వ్యతిరేకేణ యోజనా. అథవా యః స్వర్ద్రుమః పరేణ పుంసా కృష్ణేన బలాత్ స్వస్థానా దవరోప్యేత తం అపారిజాతం న ప్రాహుః పారిజాత మేవాహుః. పార్థివం భౌమం పాదపం చ తరుం చ న ప్రాహుః. పురా కిల భార్యయా ప్రార్థ్యమానో దేవకీనందనః పారిజాతాఖ్య దేవతరు మున్మూ ల్యావనీం నీతవా నితి భారతీ కథా.

టీ. యః=ఏరాజు, పరేణ=శత్రువైన, పుంసా = పురుషునిచేత, స్వస్థానాత్ = తనరాజ్యమువలననుండి, బలాత్ =బలిమివలన, అవరోప్యేత=త్రోయఁబడుచున్నాఁడో, పాదపం=నాల్గింటినొక పాలునురక్షించునట్టి, అనఁగా రాష్ట్రమం దొక కొంతప్రదేశము నకు దొరయైనట్టి, తం=ఆ, పార్థివం=రాజును, అపారిజాతం—అప=పోఁగొట్టఁబడిన, అరి=శత్రువులయొక్క, జాతం=సమూహముకలవాఁడని (అనఁగా శత్రువులేనివాఁడని), న ప్రాహుః=పలుకరు.

అర్థాంతరము. యః=ఏవృక్షము, పరేణ=శ్రేష్ఠుఁడైనట్టి, పుంసా=పురుషుని చేత, అనఁగా పురుషోత్తముఁడైన కృష్ణునిచేత, స్వస్థానాత్ = స్వర్గస్థానమునుండి, బలాత్ = బలిమివలన, అవరోప్యేత = భూమికిదింపఁబడుచున్నదో, తం=అట్టి, పాదపం = వృక్షమును, పార్థివం=భూలోకమందు బుట్టినదానిగాను, అపారిజాతం = పారిజాతముకాద నియును, న ప్రాహుః=చెప్పరు.

తా. శత్రురాజుచే రాజ్యమునుండి వెడలఁగొట్టఁబడి కొంతప్రదేశమునకు మాత్రము ప్రభువుగానుండు రాజును శత్రువులేనివాఁడనియును, శ్రీకృష్ణునిచేత స్వర్లోకమునుండి భూలోకమునకుఁ దేఁబడిన కల్పవృక్షము పారిజాతవృక్షము కాదనియును చెప్పరు. ఈకథ భాగవతాది గ్రంథములందు ప్రసిద్ధము. ౨౫

శ్లో. విరసప్రకృతి ర్భూపః సత్త్వవానపి సిన్ధువత్,
రాజ్ఞా స్వాన్తసముత్థేన క్షోభ్యతే మృదునాపి సః. ౨౬

వ్యా.—విరసప్రకృతిరితి. విరసప్రకృతిః నిర్గుణస్వభావః ఔదార్యవినయాది గుణవిహీన ఇత్యర్థః. విరక్తప్రకృతి ర్వా భూపో రాజా సత్త్వవాన్ బలవా నపి స్వాంత సముత్థేన స్వమధ్యజాతేన, స్వకులీనే నేత్యర్థః. మృదునా దుర్బలే నాపి రాజ్ఞా నృపేణ,

క్షోభ్యతే సంచాల్యతే. రాజ్ఞా గుణినా ఆవహితేన భవితవ్య మితి భావః. కథం? సింధువత్ సముద్ర ఇవ. సో౽పి విరసప్రకృతిః లవణమయత్వా దమధురస్వభావః సత్త్వవాన్ మకరాదిజలగ్రహవాన్ స్వాంతసముత్థేన స్వమధ్యసముత్థేన మృదునా దర్శనీయే నాపి రాజ్ఞా చంద్రమసా క్షోభ్యతే కలుషీ క్రియతే. ఉదితే ఖలు చంద్రమస్యుదన్వా నుద్వేలో భవతి.

టీ. యః=ఏరాజు, విరసప్రకృతిః=గుణములేనిస్వభావముగల, (అనఁగా ఔదార్యాదిగుణములులేనట్టి) లేక, విరస=విరక్తులైన, ప్రకృతిః=రాజ్యాంగములగు స్వామ్యాదులుకాని, పురజనులుకానిగలవాఁడో, సః=అట్టి, భూపః=రాజు, సత్త్వవానపి=బలముగలవాఁడైనను, స్వాన్తసముత్థేన-స్వ=తనయొక్క, అంత=మధ్యమందు (అనఁగా తన కులమందు), సముత్థేన=పుట్టినట్టి, మృదునా=బలహీనుఁడైన, రాజ్ఞా=రాజుచేత, విరసప్రకృతిః-విరస=మిక్కిలియుప్పగుటచే తీపులేనట్టి, ప్రకృతిః=స్వభావముగల, సత్త్వవాన్=మొసలిమొదలగు జలజంతువులుగల, సిన్ధువత్=సముద్రము, స్వాన్తసముత్థేన=తనమధ్యమందుఁబుట్టినట్టి, మృదునా=మనోహరుఁడైన, రాజ్ఞా=చంద్రుని, క్షోభ్యతే=కలుషయుక్తుఁడుగాఁ జేయఁబడుచున్నాఁడు.

తా. మొసళ్ళుమొదలగు దుష్టజంతువులుగల సముద్రుఁడు తనలోఁ బుట్టినట్టిమనోహరుఁడైన చంద్రునిచేత నేలాగున కలుషితుఁడగుచున్నాఁడో యవ్విధమున ప్రకృతిమండలమందనురాగములేనిరాజు బలవంతుఁడైనను తనకులమందుపుట్టిన బలహీనుఁడైన రాజుచేత జయింపఁబడుచున్నాఁడు. ప్రకృతిమండలమనఁగా:-''స్వామ్యమాత్యసుహృత్కోశరాష్ట్రదుర్గబలానిచ, రాజ్యాఙ్గాని ప్రకృతయః పౌరాణాం శ్రేణయో౽పి చ'' అని అమరము. ప్రకృతిశబ్దము రాజ్యాంగములగు స్వామ్యాదులకును,పురజనులకును చేరగుచున్న. శ్లో. ''స్వామ్యమాత్యశ్చ రాష్ట్రంచ దుర్గం కోశో బలం సుహృత్, పరస్పరోపకారీదం సప్తాంగం రాజ్యముచ్యతే.'' అని కామందకము. స్వామ్యాదు లొకరికొక రుపకారవంతులై యుందురుగాన పరస్పర మనురాగముగలవారుగా నుండవలయును. పురజనులయందనురాగము గలిగి యుండవలయును. అట్లయ్యె నేని యారాజు దుర్జయుఁడుగానుండును. ౪౬

శ్లో. యస్య రాజ్ఞో నవసుధా సేవ్యా సుమనసాం గణైః,
ధ్రువం బహుళదోషోత్థః క్షయః స్యా త్తస్య మణ్డలే. ౪౭

వ్యా.—యస్యేతి. యస్య రాజ్ఞః నృపస్య వసుధా భూమిః సుమనసాం సుధియాం. విదుషా మితి యావత్. యద్వా సుమనసాం స్వచ్ఛచిత్తానాం పురుషాణాం

గణైః సమూహైః సేవ్యా అనుభవనీయా న భవతి. తస్య రాజ్ఞః నృపస్య మండలే రాష్ట్రే, దేశే ఇతి యావత్. బహుళదోషోత్థః భూయిష్ఠపాపజాతః క్షయః క్షీణతా స్యా ద్భవేత్. ధ్రువం నిశ్చితం దేవతానా మనర్చనా దపాలనా న్మహాత్మనాం చ రాజ్ఞో రాష్ట్రం వినశ్యతీతి భావః.

అన్యోఽప్యర్థః. యస్య రాజ్ఞః చంద్రమసః నవసుధానవీనామృతం సుమనసాం దేవానాం గణైః వహ్న్యాదిభి స్సేవ్యా ఆస్వాద్యా స్యాత్ ధ్రువం భవతి.'తం చ సోమం పపు ర్దేవాః పర్యాయే ణానుపూర్వశః' ఇతి వ్యాసస్మరణా దితి భావః. తస్య చంద్రస్య మండలే బహుళదోషోత్థః కృష్ణపక్షరాత్రిజాతః క్షయః కళాహీనతా. 'నిష్పీతాంగః కలాశేష శ్చంద్రమా న ప్రకాశత' ఇతి స్మరణా దితి భావః.

టీ. యస్య=ఏ, రాజ్ఞః=రాజుయొక్క, వసుధా=భూమి, సుమనసాం=విద్వాంసులయొక్క, గణైః=గుంపులచేత, సేవ్యా = అనుభవింపఁదగినది, నభవతి = కాదో, తస్య=ఆరాజుయొక్క, మణ్డలే=రాష్ట్రమందు, బహుళదోషోత్థః - బహుళ=హెచ్చయిన, దోష=పాపముచేత, ఉత్థః=పుట్టినట్టి, క్షయః=నాశము, స్యాత్=అగును, ధ్రువం =నిశ్చయము.

అర్థాంతరము. యస్య=ఏ, రాజ్ఞః=చంద్రునియొక్క, నవసుధా=నూతనమైనయమృతము, సుమనసాం = దేవతలయొక్క, గణైః=సమూహములచేత, సేవ్యా=పానము చేయఁదగినది, స్యాత్=అయ్యెనో, తస్య=ఆచంద్రునియొక్క, మణ్డలే=బింబమందు, బహుళదోషోత్థః-బహుళ=కృష్ణపక్షమందలి,దోషా=రాత్రివలన, ఉత్థః=కలిగిన, క్షయః =నాశము, అనఁగా కలాహీనత్వము, భవతి=అగును, ధ్రువం=నిజము.

తా. రాజగువాఁడుతనసంపదను పండితులగువారికి ఉపయోగపడఁజేయకుండెనేని, వానిరాజ్యము పాపాధిక్యముచేత కృష్ణపక్ష చంద్రుని కలలు నశించునటుల నశించును. చంద్రునియందుఁగల నూతనామృతమును దేవతలు క్రమముగా పానముచేయుటవలన బహుళపక్షమందు కలలునశించును. శ్లో. "అగ్నౌ హుతంచ దత్తంచ సర్వం సోమగతం భవేత్, తత్ర సోమస్సముత్పన్నః శీతాంశు ర్హిమలక్షణః, అష్టాశీతిసహస్రాణి విస్తీర్ణే యోజనానితు, ప్రమాణం తత్ర విజ్ఞేయం కలాః పఞ్చదశైవతు, షోడశాపి కలాప్యత్ర ఇత్యేకాపి విధిర్భవేత్, తంచ సోమం పపుర్దేవాః పర్యాయేణానుపూర్వశః, ప్రథమాం పిబతే వహ్ని ర్ద్వితీయాం పిబతే రవిః, విశ్వేదేవా స్తృతీయాం తు చతుర్థాం సలిలాధిపః, పఞ్చమాంతు వషట్కారః షష్ఠీం పిబతి వాసవః, సప్తమీం ఋషయో దేవా అష్టమీమప్యజైకపాత్, నవమీం కృష్ణపక్షస్య యమఃప్రాశ్నాతివైకలాం, దశమీం పిబతే వా

యః పిబ త్యేకాదశీ ముమా, ద్వాదశీం పితరస్సర్వే సమష్ట్యాతు విభాగశః, త్రయోదశీం ధనాధ్యక్షః కుబేరః పిబతే కలాం, చతుర్దశీం పశుపతిః పఞ్చదశ్యాం ప్రజాపతిః, నిపీతైకకలా శేష శ్చన్ద్రమాన ప్రకాశతే, కలా షోడశికా యాసా త్వపః ప్రవిశతే సదా, అమాయాంతు సదాసోమ ఓషధీః ప్రతిపద్యతే. అని వ్యాసస్మృతియం దుండుటవలన కృష్ణపక్షపాడ్యమి మొదలుకొని అమావాస్యవఱకు చంద్రునికలలను వరుసగా అగ్ని రవి విశ్వేదేవ వరుణ వషట్కార వాసవ బుధ్న్యజైకపా ద్యమ వాయు ఉమా పితృకుబేర శంకర ప్రజాపతులు పానముచేయుదురు. ఇట్లు నశింపఁబడిన చంద్రుని పదియాఱవకల అమావాస్యయందు ఔషధములను నీరును బొందినవియై యావులచే భక్షింపఁబడి యా యావులపాలు నెయ్యి యగ్నియందు బ్రాహ్మణులచేహోమముచేయఁబడుటచే మరల చంద్రుఁడు కలలను బొందును. ౪౭

శ్లో. అధః కుర్వన్ ప్రజా స్సర్వా బహుధా మహిమోల్బణః,
రాజా పర్వణి కస్మిం శ్చి ద్భవే దహి భయాకులః. ౪౮

వ్యా.—అధః కుర్వ న్నితి. బహుధా బహుప్రకారేణ మహిమ్నా మహాత్త్వేన తేజస్విత్వాదిరూపేణ ఉల్బణః వ్యక్తోఽపి. ని. 'స్ఫుటం ప్రవ్యక్త ముల్బణ' మి త్యమరః. రాజా నృపః సర్వాః ప్రజాః అధఃకుర్వన్ ప్రభావేన తిరస్కుర్వన్ కస్మింశ్చిత్ పర్వణి కాలే. ని. 'పర్వ స్యా దుత్సవే గ్రంథౌ ప్రస్తావే లక్షణాంతరే, దర్శప్రతిపదో స్సంధౌ విషువత్ప్రభృతావపీ'తి విశ్వః. అహి భయాకులః అహిభయేన స్వపక్షోద్భూతభయేన. ని. 'మహీభుజా మహిభయం స్వపక్షప్రభవం భయ'మి త్యమరః. ఆకులో భవేత్. విరక్తాసు ప్రకృతిషు రాజా వినశ్యతీ త్యర్థః.

అన్యోఽప్యర్థః. సర్వాః ప్రజాః భూమిష్ఠాః అధఃకుర్వన్-స్వస్య గగనసంచారతయేతి భావః. బహూనాం ఓషధివనస్పత్యాదీనాం ధామ్నా ఆశ్రయేణ జీవనభూతేన హిమేన తుహినేన ఉల్బణః రాజా చంద్రః కస్మింశ్చి త్పర్వణి పూర్ణిమాప్రతిపత్సంధౌ అహిభయాత్ రాహూద్భూతా ద్భయాత్ ఆకులో భవేత్.

టీ. బహుధా=అనేకవిధములైన, మహిమోల్బణః = ప్రభావముచేత వ్యక్తుఁడైనను, రాజా=రాజు, సర్వాః = సమస్తమైన, ప్రజాః=జనులను, అధఃకుర్వన్ = మహిమచే తిరస్కరించినవాఁడై, కస్మింశ్చిత్ = ఒకానొక, పర్వణి = కాలమందు, అహిభయాకులః - అహిభయ = తనపక్షమందుఁగలిగిన భయముచేత, ఆకులః=దుఃఖముగలవాఁడు, భవేత్ = అగుచున్నాఁడు.

అర్థాంతరము. సర్వాః = సమస్తమైన, ప్రజాః=(భూమియందుగల) ప్రజలను, అధఃకుర్వన్ = క్రిందుచేయుచు, అనఁగా తాను మింటనుండుటచే జనులను క్రిందుగాఁ జేయుచు, బహుధా మహిమోల్బణః-బహు=అనేకములైన యోషధులు మొదలగువానికి, ధామ=ఆశ్రయమైన, హిమ=మంచుచేత, ఉల్బణః=ఎక్కువైనట్టి, రాజా=చంద్రుఁడు, కస్మింశ్చిత్ = ఒకానొక, పర్వణి = పూర్ణిమాప్రతిపత్సంధియందు, అహిభయాకులః - అహి = సర్పాకారుఁడైనరాహువువలన, భయ = భీతిచేత, ఆకులః = చింతగలవాఁడు, భవేత్ = అగును.

తా. భూలోకమందు గల జనుల నందఱను క్రిందుగానుండునట్లుచేసి నింగిని వెలుంగుచుండు చంద్రుఁడు ఒకానొక పర్వకాలమున రాహుగ్రహముచే గ్రసింపఁబడునట్లు, తనబాహుబలిమిచే జనులనందఱను ధిక్కరించియుండురాజు, ఒకానొక కాలమందు రాష్ట్రములోఁగలిగిన కలతచేత చిక్కువడును. శ్లో. "హిరణ్య ధాన్య వస్త్రాణి వాహనాని తథైవచ, తథాన్యేద్రవ్య నిచయా ప్రజాత స్సంభవన్తిహి, వార్తాం ప్రసాధయేన్నిత్యం వార్తావై లోకసంశ్రయః, ప్రజాయాం వ్యసనస్థాయాం నకిఞ్చిదపి సిద్ధ్యతి." అని కామందకము. బంగారు, ధాన్యము, వస్త్రములు, వాహనములు మొదలగునవియన్నియు రాజునకుఁ బ్రజలవలననే కలుగుచున్నవిగాన యట్టిప్రజలు విరక్తులైనచో రాజునకు తొందర గలుగుననియు నట్టిప్రజలను రాజు చక్కఁగా పాలించవలయుననియును భావము.

శ్లో. మహతా కరపాతేన సర్వం వసుమతాం హరన్,
సంపూర్ణోఽప్యశ్నుతే రాజా కలాయాః క్షయ మన్వహమ్. ౪౯

వ్యా.—మహతేతి. సంపూర్ణోఽపి-కోశాదిభిరితి శేషః. రాజా నృపః మహతా అమర్యాదేన కరపాతేన శుల్కాది భాగధేయకల్పనయా హేతునా. ని. 'భాగధేయః కరో బలి'రిత్యమరః-వసుమతాం ధనినాం. ని.'వసు ర్మయూఖాగ్నిధనాభిధేయే' ష్విత్యమరః. సర్వం ధనం ఆహరన్ అన్వహం ప్రత్యహం, విభక్త్యర్థేఽవ్యయీభావః.'నపుంసకస్యాదన్యతరస్యా'మితి టచ్ ప్రత్యయ స్సమాసాంతః. కళయా విత్తవృద్ధ్యా.ని. 'కళా శిల్పే విత్తవృద్ధ్యాంచంద్రాంశే శకలేకళే'త్యమరః. క్షయం నాశం అశ్నుతే ప్రాప్నోతి. ప్రకృతిమూలత్వా ద్రాజపద స్యేతి.భావః.

అన్యోఽప్యర్థః. మహతాకరపాతేనకిరణప్రసారణేనహేతునా వసుమతాం తేజస్వినాం భౌమాదీనాం సర్వం తేజో హర న్నాచ్ఛాదయన్ రాజా చంద్రః అన్వహం కలయా స్వతేజోంశేన క్షయం అశ్నుతే క్షీణో భవతి. క్రమేణ దేవైః పీయమానత్వాదితి భావః.

టీ. రాజా = రాజు, సంపూర్ణో౽పి=ధనాదులచేనిండినవాఁడైనను, మహతా=చాలయెక్కువైన, కరపాతేన - కర=కప్పముయొక్క, పాతేన = కల్పించుటచేత, వసుమతాం=ధనవంతులయొక్క, సర్వం=రొక్కమంతయును, హరన్=అపహరించినవాఁడై, అన్వహం=ఎల్లప్పుడును, కలాయాః=ధనాభివృద్ధియొక్క, క్షయం=నాశమును, అశ్నుతే=పొందుచున్నాఁడు. "కలాశిల్పేవిత్తవృద్ధ్యాం చంద్రాంశే శకలే కలా" అని యమరము.

అర్థాంతరము.* మహతా=అధికమైన, కరపాతేన - కర = కిరణములయొక్క, పాతేన=ప్రసరణముచేత, వసుమతాం=తేజస్సుగల గ్రహములయొక్కయు నక్షత్రములయొక్కయు, సర్వం=సమస్తమైనకాంతిని, హరన్=పరిహరించుచుండు, రాజా=చంద్రుఁడు, అన్వహం=సర్వదా, కలయా=తనకాంతిచేత, క్షయం = నాశమును, అశ్నుతే=పొందుచున్నాఁడు.

తా. మిక్కిలియెక్కువయైన కిరణప్రసరణములచేత తేజస్సుగల యితర గ్రహనక్షత్రముల నాచ్ఛాదించుచుండు చంద్రుఁడు కృష్ణపక్షమందు సర్వదా క్షీణించునట్లు, తన యధికారము చెల్లుచున్నదని ధనికులవలననుండి హెచ్చైనపన్నును గొనురాజు ధననాశమును జెందును. "శ్లో. యత్పృథివ్యాం వ్రీహియవం హిరణ్యం పశవస్స్త్రియః, ఏకస్యాపి నపర్యాప్తం తస్మాదతితృషాం త్యజేత్. పరాం వినీతః సముపైతి సేవ్యతాం మహీపతీనాం వినయోహి భూషణం, ప్రవృత్తదానో మృదుసంచరత్కరః కరీవ భద్రో వినయేన శోభతే." అని కామందకము. భూమిలోఁగల భోగ్యవస్తువులన్నియు ఆశగలయొకనికే చాలకుండుటచే రాజగువాఁడు కొంచెముగా పన్నుసులీసికొని ప్రజలను బోషింపవలయుననియు గర్వముచేత తేజోవంతుల నాక్షేపింపరాదనియును భావము. ౪౯

**శ్లో. యో హీనస్య ప్రతాపేన రాజా సన్ పరిభూయతే,**
**సతు నక్షత్రగోష్ఠీషు తేజస్వీతి ప్రకీర్త్యతే.** ౫౦

వ్యా.— య ఇతి. యః పురుషః స్వయం రాజా సన్ నృపో౽పి హీనస్య ధనాదిభి ర్జన్మనా వా నికృష్టస్య రాజ్ఞః ప్రతాపేన పౌరుషేణ పరిభూయతే తిరస్క్రియతే. స తు సో౽పి. తుశబ్దో౽పి శబ్దార్థః. క్షత్రాణాం క్షత్రియాణాం గోష్ఠీషు సల్లాపేషు, క్షత్రియసంఘేష్విత్యర్థః. అథవా క్షత్రగోష్ఠీషు క్షత్రియసభాసు తేజస్వీ పౌరుషవానితి న ప్రకీర్త్యతే నాఖ్యాయతే యద్యయం తేజస్వీ స్యాత్కథం హీనే నావమన్యేతే త్యర్థాపత్తి రనుమానం వా ప్రమాణ మిత్యర్థః.

అన్యోఽప్యర్థః. య శ్చంద్రః స్వయం రాజా సన్ విరాజమానోఽపి అహీనస్య సర్పశ్రేష్ఠస్య, రాహో రితి యావత్. ప్రతాపేన పరిభూయతే. స చంద్రః నక్షత్రాణాం గోష్ఠీషు సభాసు. ని. 'గోష్ఠీ సభాయాం సల్లాప' ఇతి విశ్వః. తేజస్వీ ప్రకాశవానితి ప్రకీర్త్యతే ఆఖ్యాయతే. పూర్ణస్యైవ చంద్రస్య రాహుణా పరిభూయమానత్వాదితి భావః.

టీ. యః=ఏపురుషుఁడు, రాజాసన్=రాజైనవాఁడైనను, హీనస్య=ధనముచేత గాని కులముచేతగాని హీనుఁడైనరాజుయొక్క, ప్రతాపేన=పౌరుషముచేత, పరిభూయతే=తిరస్కరింపఁబడుచున్నాఁడో, సతు=ఆరాజును, క్షత్రగోష్ఠీషు=క్షత్రియుల పరస్పరవాక్యములందుఁగాని, లేక సభలయందుఁగాని, తేజస్వీతి=పరాక్రమముగలవాఁడని, నప్రకీర్త్యతే=పొగడఁబడఁడు.

అర్థాంతరము. యః=ఏచంద్రుఁడు, రాజా సన్ = ప్రకాశించువాఁడైనను, అహీనస్య = సర్పశ్రేష్ఠముయొక్క, అనఁగా రాహువుయొక్క, ప్రతాపేన = ప్రభావముచేత, పరిభూయతే = తిరస్కరింపఁబడుచున్నాఁడో, సః = అట్టిచంద్రుఁడు, నక్షత్రగోష్ఠీషు = చుక్కలయోలగములందు, తేజస్వీతి= కాంతిగలవాఁడని, ప్రకీర్త్యతే=పొగడఁబడుచున్నాఁడు.

తా. స్వయముగా రాజైనవాఁడు ధనాదులచే హీనుఁడైన యొకనిచే పరాభూతుఁడయ్యేనేని యట్టిరాజును క్షత్త్రియుల సభలయందు పరాక్రమవంతుఁడని మెచ్చుకొనరు. బలవంతుఁడగునేని యల్పునకు లోఁబడునా యని యనుమానము గలుగునని భావము. చంద్రుఁడు సంపూర్ణముగ ప్రకాశించుచు పౌర్ణమితిథియందే రాహువుచే గ్రహింపఁబడుచున్నాఁడని యర్థము.

శ్లో. ఆరభ్యతే మహాత్కార్యం యైః క్షుద్రై రపి పార్థివైః,
తే చక్రవర్తినో భూత్వా జాయన్తే భద్రభాజనమ్. ౫౧

వ్యా.—ఆరభ్యత ఇతి. క్షుద్రైః నికృష్టై రపి పార్థివైః రాజభిః మహ దధికం యత్కార్యం ఉక్తం ఆరభ్యతే ఉపక్రమ్యతే. తే నృపాః, చక్రవర్తిన స్సార్వభౌమాః భూత్వా భద్రస్య మంగళస్య రాజ్యలక్ష్మీరూపస్య భాజనం పాత్రం జాయంతే. చంద్రభాజన మితిపాఠే చంద్ర స్యాహ్లాదనస్య భాజనం జాయతే. స్వయ మల్పోఽపి మహత్కర్మ కృత్వా సార్వభౌమోఽభూ దితి తం సర్వే ప్యాహ్లాదయంతీ త్యర్థః. అథవా చంద్రస్య కర్పూరస్యభాజనం జాయంతే కర్పూరభక్షయోగ్యా భవంతీ త్యర్థః. ని. 'ఘనసారశ్చంద్ర సంజ్ఞ'ఇత్యమరః.'ఉద్యోగినం పురుషసింహ ముపైతి లక్ష్మీ'రితి భావః.

అన్యోఽప్యర్థః. పార్థివైః పృథివ్యాం సంభూతైః క్షుద్రైస్సూక్ష్మైః, పరమాణుభి ర్యర్థః. మహాల్లో ఘటాదే ర్యత్కార్యమారభ్యతే. తే పరమాణవః చక్రే చక్రభ్రమణేరి వర్తంత ఇతి తథోక్తా భూత్వా, మృత్పిండత్వేన పరిణమ్య, చక్ర మధిష్ఠాయే త్యర్థః. చందయతీతి చంద్రః, 'చది ఆహ్లాదన' ఇత్యస్మా ద్ధాతో రౌణాదికో రప్రత్యయః. తద్భాజనం జాయంతే భద్రభాజన మితి పాఠస్తు నిగమవ్యాఖ్యానం. తే భాజనం జాయంత ఇత్యయంప్రయోగో 'వేదాః ప్రమాణం' 'స్మృతయః ప్రమాణ' మితివ త్సాధుః.

టీ. క్షుద్రైః=నీచులైన, రాజభిరపి = రాజులచేతనైనను, మహత్ = ఎక్కువైన, కార్యం=పని, ఆరభ్యతే=చేయనుద్యమింపఁబడెనేని, తే = ఆరాజులు, చక్రవర్తినః = సార్వభౌములు, భూత్వా = అయి, * భద్రభాజనం = మంగళమునకుఁ బాత్రముగా, జాయన్తే = అగుచున్నారు.

అర్థాంతరము. పార్థివైః=పృథివియందుఁబుట్టిన, క్షుద్రైరపి = కొంచెములైన పరమాణువులచేతనైనను, మహత్కార్యం = గొప్పదగు ఘటము మొదలగు కార్యము, ఆరభ్యతే = ప్రారంభింపఁబడెనేని, తే=ఆపరమాణువులు, చక్రవర్తినః–చక్ర=కుమ్మరవానిసారెయందు, వర్తినః=ఉండునవియై, అనఁగా ముద్దగాచేయఁబడి చక్రమందుంపఁబడినవియై, భద్రభాజనం=శుభమైనపాత్రగా, జాయన్తే=అగుచున్నవి. "తేభద్రభాజనం" అనుప్రయోగము, "వేదాః ప్రమాణం స్మృతయఃప్రమాణం"అనునట్లు సాధువుగా గ్రహింపఁదగు.

తా. మిక్కిలి సూక్ష్మములైన భూపరమాణువులు పిండభావమునుబొంది సారెయందుండి సంతోషకరమైన ఘటాదిమహద్రూపమును బొందులాగున రాజులగువారు కొంచెముబలముగలవారై యుండినను, గొప్పకార్యము నారంభించిరేని సార్వభౌమపదవిని బొందుదురు. "ఉద్యమేనహి సిద్ధ్యన్తి కార్యాణి నమనోరథైః" "ఉద్యోగినం పురుషసింహ ముపైతి లక్ష్మీః"అని యుండుటచే నెట్టియల్పుఁడైననుచక్కఁగాపాటుబడి గౌరవమును సంపాదించుకొనవలయునుగాని సోమరితనముతో నుండరాదు. ॥౧

శ్లో. వశీకరోతి పురుషః సమస్తానపి దానవాన్,
స్వమహిమ్నా తథా హన్తి సమస్తానపి దానవాన్. ॥౨

వ్యా.—వశీఇతి. దానవాన్ వితరణవాన్ పురుషః సమస్తానఖిలా నపి జనాన్ వశీకరోతి స్వాధీనా న్కరోతి. అభూతతద్భావే చ్విః.'దానేన ద్విషంతో మిత్రాభవం' తీతి శ్రుతేః. తథాపి స్వమహిమ్నా దాతృత్వలక్షణేన సమస్తా నఖిలాన్ దానవాన్

* చన్ద్రభాజనం=ఆహ్లాదమునకుఁగాని, లేక కర్పూరమునకుఁగాని యర్థమగును.

దానవసమానాన్ శత్రూన్ హంతి హింసతి. యథా వశీకరోతి తథా హింసతీత్యర్థః. 'సామ్నా భేదేన దానేన సమస్తైరథవా పృథక్, విజేతుం ప్రయతే తారీన్న యుద్ధేన కదాచనే'తి మనుస్మరణా దితి భావః.

అన్యోఽప్యర్థః. పూర్ణత్వాత్ పురి శయనా ద్వా పురుషః పరమాత్మా హరిః స్వస్య మహిమ్నా వ్యాపకత్వేన మాయయా వా సమస్తా నపి ప్రాణివర్గాన్ వశీకరోతి స్వ మాయా యత్తాన్ కరోతి. 'మమ మాయాదురత్యయే'తి భగవద్వచనా దితిభావః. తథా స్వమహిమ్నా స్వసామర్థ్యేన దానవాన్ వితరణగుణవాన్ విదారణగుణవా న్భూత్వా సమస్తా నపి దానవాన్ దనుజాన్ హంతి. 'పరిత్రాణాయ సాధూనాం వినాశాయ చ దుష్కృతాం, ధర్మసంస్థాపనార్థాయ సంభవామి యుగే యుగ' ఇతి స్మరణా దితి భావః.

టీ. దానవాన్=ఈవిగల, పురుషః=మనుష్యుఁడు, సమస్తా నపి = అందఱను, వశీకరోతి=స్వాధీనులనుగాఁ జేసికొనుచున్నాఁడు. తథా=అట్లే, సమస్తానపి=సమస్తమైన, దానవాన్ = రాక్షసతుల్యు లగుశత్రువులను, స్వమహిమ్నా=తమ దానమాహాత్మ్యముచేత, హన్తి=చంపుచున్నారు.

అర్థాంతరము. పురుషః=పూర్ణుఁడగుటచేతను, శరీరములనుండుటచేతను బురుషవాచ్యుఁడగు విష్ణువు, స్వమహిమ్నా=తనగొప్పతనముచేత, లేక మాయచేత, సమస్తానపి =సకలప్రాణిసమూహములను, వశీకరోతి = తనమాయకు లోఁబడినవానినిగాఁ జేయుచున్నాఁడు. తథా=అలాగుననే, దానవాన్ = ఈవిగలవాఁడై, లేక విదారణగుణముగలవాఁడై, సమస్తానపి=సమస్తమైన, దానవాన్=రాక్షసులను, హన్తి=చంపుచున్నాఁడు.

తా. పరమాత్మయగు విష్ణువు తనమాయాబలముచే సకలప్రాణులను వశముచేసికొని సాధురక్షణముకై రాక్షసులను శిక్షించునట్లు పురుషుఁడు వితరణశీలుఁడై, తనమాహాత్మ్యముచేత నందఱను వశపఱచుకొని రాక్షసులతో సమానులగుశత్రువులను జయించవలయును.

శ్లో. యత్ర స్మృతేఽపి నారీణాం నిర్వృతిం లభతే మనః,
సదర్పకోపమానానాం సీమా పురుష ఉచ్యతే. ౫౩

వ్యా.—యత్రేతి. యత్ర యస్మిన్ రాజ్ఞి స్మృతే సతి అరీణాం ప్రతిపక్షిణాం మనః కర్తృ నిర్వృతిం సుఖం న లభతే న ప్రాప్నోతి. సః స్మృతః పురుషః దర్పకోపమానానాం దర్ప స్సాహసం కోపో రోషః రణనిర్వృతివిషయః మానః శత్రి

యోఽహ మిత్యభిమానః ఏతేషాం గుణానాం సీమాపరా కాష్ఠే త్యుచ్యతే. నిరతిశయ యుద్ధోత్సాహాదిగుణవానితి కథ్యత ఇత్యర్థః.

అన్యోఽప్యర్థః. యత్ర యస్మిన్ సుందరే పురుషే స్మృతే సతి నారీణాం కామినీనాం మనః చిత్తం నిర్వృతిం సుఖం లభతే. స పురుషః నరః దర్పకః కామః స ఉపమానం యేషాం తేషాం కామసదృశానాం సీమా అవధి రుచ్యతే. గుణినోఽభిసంద్యంత ఇతి భావః.

టీ. యత్ర=ఏరాజు, స్మృతేసతి = స్మరింపఁబడినవాఁడుకాఁగా, అరీణాం= శత్రువులయొక్క, మనః=మనస్సు, నిర్వృతిం=సుఖమును, నలభతే = పొందదో, సః పురుషః = ఆరాజు, దర్పకోపమానానాం = సాహస రోష అభిమాన గుణములకు, సీమా=ఎల్లయని, ఉచ్యతే =చెప్పఁబడుచున్నాఁడు. అనఁగా నెక్కు-వైన యుద్ధోత్సాహాదిగుణములుగలవాఁడని పొగడఁబడుచున్నాఁడు.

ఆర్థాంతరము. యత్ర=ఏసుందరపురుషుఁడు, స్మృతేసతి = స్మరింపఁబడినవాఁడుకాఁగా, నారీణాం=స్త్రీలయొక్క, మనః = మనస్సు, నిర్వృతిం = సుఖమును, లభతే=పొందుచున్నదో, సఃపురుషః = ఆపురుషుఁడు, దర్పకోపమానానాం-దర్పక = మన్మథునితోడ, ఉపమానానాం=సమానులగువారికి, సీమా = ఎల్లయని, ఉచ్యతే = పలుకఁబడును.

తా. ఏరాజును దలంచుకొన్నంతలోనే శత్రువులమనస్సు కలతనొందునో యా రాజే సాహసమును రోషమును అభిమానముగల వారలలో శ్రేష్ఠుఁడనియును, ఏపురుషుని దలంచినంతనే స్త్రీలమనంబు సుఖంబునొందునో ఆట్టిపురుషుఁడే సుందరముగల వారలలో శ్రేష్ఠుఁడనియును భావము.

శ్లో. భ్రమేణ మహితం నీచై ర్గత్వా వాదాయ జీవనమ్,
క్షేత్రే దత్తే ఘటీయన్త్ర మక్షేత్రే బాలిశోజనః. ౫౮

వ్యా.—భ్రమేణేతి. ఘటీయన్త్రం నామకూపాదిభ్యో జలోద్ధారణయన్త్రం. ని. 'ఉద్ఘాటనం ఘటీయన్త్రం సలిలోద్వాహనం ప్రహే' రిత్యమరః. ఘటీయన్త్రం కర్తృ స్వయం.నీచైః నీచప్రదేశంగత్వా మహితం పూజితం స్నానాదికర్మార్హం జీవనం జలం కర్మభూతం భ్రమేణ భ్రమణేన హేతునా ఆదాయ క్షేత్రే కేదారాదౌ దత్తే దదాతి.' బాలిశో జనః అజ్ఞో జనః. ని. 'అజ్ఞే మూఢయథాజాత మూర్ఖవైధేయబాలిశా' ఇత్యమరః. నీచై ర్నికృష్టం పురుషం గత్వా తస్మా న్మహితం జీవనం జీవనహేతుం కథం నామ ఆదాయ స్వీకృత్య భ్రమేణ భ్రాన్త్యా. అవివేకేనేతి యావత్. అక్షేత్రే

అపాత్రే భ్రాత్రాదౌ జనే దత్తే దదాతి. ఘటీయంత్రం తు క్షేత్రే దత్తే బాలిశస్తు అక్షేత్రే దత్త ఇతి ఘటీయంత్రా దపి బాలిశస్య నికృష్టత్వ మితి భావోఽభివ్యజ్యతే.

టీ. ఘటీయన్త్రం = ఏతము అను జలయంత్రము, నీచైః = క్రిందుగా, అనఁగా బావిలోనికి, గత్వా = పోయి, మహితం = పూజింపఁదగిన, అనఁగా స్నానాదులకు యోగ్యమైన, జీవనం = నీటిని, భ్రమేణ=తిరుగుటచేత, ఆదాయ=తీసికొని, క్షేత్రే=పంట భూమియందు, దత్తే = విడుచుచున్నది.

అర్థాంతరము. బాలిశః = తెలియనివాఁడు, నీచైః = కొఱగానివానిని, గత్వా = పొంది, మహితం=యోగ్యమైన, జీవనం=బ్రతుకును, ఆదాయ=ప్రయాసచే సంపాదించి, భ్రమేణ=భ్రాంతిచేత, అనఁగా నవివేకముచేత, అక్షేత్రే = పాత్రులుకానియట్టి జనులందు, దత్తే = ఇచ్చుచున్నాఁడు.

తా. జలయంత్రము, లోఁతుగానుండు బావిలోపలికి తిరుగుడు మూలకముగా దిగి అందలి నీటిని పంటభూముల కొసంగుచున్నది. మూర్ఖుఁడగువాఁడు, నీచునిరొద్దకేఁగి వానివలన తనజీవనమునకు వలయుదానిని గ్రహించి మోహముచే నపాత్రులగు నటులు విటులు వారవధూటులు మొదలగువారికి నిచ్చుచున్నాఁడు. ఇందు మూర్ఖుఁడును జలయంత్రమును నీచజీవన గ్రహణమందు సమాను లైనను జలయంత్రము సుక్షేత్రమున కుపయోగమగుటచే అపాత్రుల కుపయోగమగు మూర్ఖునికంటె నుత్తమం బని భావము.

వ్యాఖ్యానమున అపాత్రులగు భ్రాత్రాదులకు మూర్ఖుఁడు జీవనమిచ్చుచున్నాఁడని వ్రాసినారు. భ్రాత్రాదులను అపాత్రు లనుట లోకశాస్త్ర విరుద్ధము కద?

శ్లో. అధిగమ్యాశుగో లక్ష మేకశ్శామ్యతి మార్గణః,
అధిగమ్యాశుగో లక్ష మేకశ్శామ్యతి మార్గణః. ౫౫

వ్యా.—అధిగమ్యేతి. ఆశుగః శీఘ్రగామీ ఏకో మార్గణశ్శరః. ని. 'కలంబ మార్గణశరా' ఇత్యమరః. లక్షం శరవ్యం అధిగమ్య ప్రాప్య. ని. 'లక్ష్యం లక్షం శరవ్యం' చేత్యమరః. శామ్యతి-గచ్ఛతీ త్యర్థః. ఏకః అన్యో మార్గణః యాచకః ఆశు శీఘ్రం యాచ్నాకాల ఏవ గవాం పశూనాం, ధేనూనా మిత్యర్థః. లక్షం-లక్షసంఖ్యా గావ ఇత్యర్థః. అధిగమ్య లబ్ధ్వా శామ్యతి అతృప్తో భవతి. సముద్గకయమకం.

టీ. ఆశుగః = శీఘ్రముగా పోవుచుండు, ఏకః = ఒకటైన, మార్గణః = బాణము, లక్షం = గుఱిని, అధిగమ్య = పొంది, శామ్యతి = శాంతిని బొందుచున్నది.

అర్థాంతరము. ఏకః=వేఱొకటైన, మార్గణః=యాచకుఁడు, ఆశు=శీఘ్రముగా, గోలక్షం = లక్షగోవులను, అధిగమ్య = సంపాదించి, శామ్యతి = సంతుష్టిని బొందుచున్నాఁడు.

తా. బాణమువలెనే తిరుగుచునుండు యాచకుఁడు బాణమేలాగున గుఱినిఁ జెంది యూరకుండునో, అట్లే యాచకుఁడును లక్ష గోవులను సంపాదింపకగాని శాంతిని బొందఁడు. ఇందు సముద్గకయమక మను శబ్దాలంకారము గలదు. మఱియు నీశ్లోకము గోమూత్రికాబంధమునకును దగియున్నది.

శ్లో. ఇన స్సఏవ సేవ్యోయ స్స్వలోకేన సుధా ముచా,
ద్విజేన్ద్రమణ్డలం క్షీణం సమగ్రయతి సంపదా. ౫౬

వ్యా.—ఇనఇతి. సుధాం సుధోపమా న్వ్యాహారాదీన్ ముంచతి దదాతీతి సుధాముక్ తేన సుధాముచా స్వలోకేన స్వేషాం స్వకీయానాం బంధూనాం లోకేన జనేన స ఏవ సాన్యః ఇనః ప్రభుః. ని. 'ఇన స్సూర్యే ప్రభా'విత్యమరః. సేవ్యః ఆశ్రయణీయః యః ప్రభుః క్షీణం దరిద్రం ద్విజేంద్రాణాం విప్రోత్తమానాం మండల సమూహం సంపదా స్వకీయయా కరణేన సమగ్రయతి సమృద్ధం కరోతి. సమగ్రశబ్దా త్తత్కరోతీతి ణ్యంతా ల్లట్.

అన్యోఽప్యర్థః. స్వస్య లోకః స్వజనః, భక్తజన ఇత్యర్థః. తేన స్వలోకేన కర్త్రా స ఏవ ఇనః సూర్యః సేవ్యః ఉపాస్యః, య స్సూర్య స్సుధాముచా చంద్రకిరణ రూపేణ అమృతస్రావిణ్యా సంపదా కిరణసమృద్ధ్యా క్షీణం నష్టకళం ద్విజేంద్రమండలం చంద్రబింబం సమగ్రయతి సంపూర్ణం కరోతి, శుక్లపక్షే సూర్యః ఖిలం స్వతేజసా వర్ధయతి. అత్ర వరాహమిహిరః. 'సలిలమయే శశిని రవే ర్దీధితయో మూర్ఛితా స్తమో నైశం, క్షపయంతి దర్పణోదరనిహితా ఇవ మందిరస్యాంతః.'

టీ. యః=ఏపురుషుఁడు, క్షీణం = దరిద్రమైన, ద్విజేన్ద్రమండలం—ద్విజేన్ద్ర=బ్రాహ్మణోత్తములయొక్క, మణ్డలం = సమూహమును, సంపదా = సమృద్ధిచేత, సమగ్రయతి = పూర్ణునిగాఁజేయుచున్నాఁడో, సఏవ = అట్టి, ఇనః=దొర, సుధాముచా=పాలునుబోలి పలుకునట్టి, స్వలోకేన=బంధుజనముచేత, సేవ్యః = ఆశ్రయింపఁదగినవాఁడగుచున్నాఁడు.

అర్థాంతరము. యః=ఏసూర్యుఁడు, సుధాముచా=చంద్రకిరణరూపమైన యమృతమును స్రవించునట్టి, సంపదా=కిరణసమృద్ధిచేత, క్షీణం=నష్టమైన, ద్విజేన్ద్రమణ్డలం=చంద్రమండలమును, సమగ్రయతి=సంపూర్ణముగాఁ జేయుచున్నాఁడో, సః=అట్టి, ఇనఏవ = సూర్యుఁడే, స్వలోకేన=తనభక్తజనముచేత, సేవ్యః = సేవింపఁదగినవాఁడగుచున్నాఁడు.

తా. అమృతము నుత్పాదించు స్వకిరణములచేత కృష్ణపక్షమందు క్షీణదశనొం
దిన చంద్రమండలమును సంపూర్ణముగా నొనర్చు సూర్యుఁడు స్వభక్తజనములచే నెట్లు
సేవింపఁదగినవాఁడో యట్లే తనసంపదచేత బ్రాహ్మణులను పూర్ణమనోరథులనుగాఁ జేయు
ప్రభువే హితముగాఁ బలుకుచుండుస్వబంధుజనముచేత సేవింపఁదగినవాఁడగుచున్నాఁడు.
క్షయమొందిన చంద్రుఁడు సూర్యకిరణములచేతనే మరల కలావంతుఁడగుచున్నాఁడనుట
కుఁ బ్రమాణము. "శ్లో. సలిలమయే శశిని రవే ర్దీధితయో మూర్ఛితా స్తమో నైశం, క్షప
యన్తి దర్పణోదరనిహితా ఇవ మన్దిరస్యాన్తః." అని వరాహమిహిరాచార్యులు చెప్పి
యుండుటచే, జలరూపమగు చంద్రమండలమందు సూర్యకిరణములు పడుటవలన నింటి
లోపలియద్దమునందు ప్రతిఫలించిన సూర్యకిరణము లాయింటఁగల చీఁకటి నెట్లు
హరించునో యట్లే రాత్రిగలిగిన చీఁకటిని పరిహరించు నని తెలియవలయును.

శ్లో. బాల్యే కామ మవృత్తోస్తు వృద్ధస్స్యా దధికం జడః,
స్వాన్తశ్చ కృష్ణరూపశ్చే త్స్యా త్సరాజా ద్విజన్మనామ్. ౭౭

బాల్యఇతి.—బాల్యే అనుపనీతత్వే కామం యథేచ్ఛం అవృత్తో వృత్తిహీ
నః, సదాచారరహిత ఇత్యర్థః. అస్తు 'ప్రాగుపనయనా త్కామచారవా' నితి గౌతమ
స్మరణాత్. వృద్ధః వార్ధక్యవాన్ భూత్వా అధిక మత్యర్థం జడః కర్మానుష్ఠానాసమర్థ
స్స్యాత్ - తథాపి స్వాంతః స్వస్య హృదయే కృష్ణస్య విష్ణోః రూపం ఆకారో యస్య
తథోక్తః. స్వహృదయే పరమాత్మోపాసనావాం శ్చే దిత్యర్థః. స పురుషః ద్విజన్మనాం
బ్రాహ్మణానాం త్రైవర్ణికానాం వా రాజా స్యాత్. శ్రేష్ఠస్స్యా దితి భావః. సర్వేషాం
కర్మణా మప్యాత్మభావనాయాః పరమధర్మత్వా దితి భావః. అత్రాహ యాజ్ఞవల్క్యః.
'ఇజ్యాచారదమాహింసాదానస్వాధ్యాయకర్మణాం, అయం తు పరమో ధర్మో యద్యో
గే నాత్మదర్శన' మితి.

అన్యోఽప్యర్థః. బాల్యే శుక్లపక్షాదౌ అవృత్తః వర్తులహీనః అస్తు, వృద్ధః సంపూ
ర్ణకళో భూత్వా అధికం జడః శిశిరః శీత ఇత్యర్థః. ని. 'సుషమ శ్శిశిరో జడ' ఇత్య
మరః. స్యాత్ - స్వాంతః స్వమధ్యే కృష్ణరూపః శ్యామాకారః, తస్య కళఙ్కిత్వాదితి
భావః, సచంద్రః ద్విజన్మనాం బ్రాహ్మణానాం రాజా స్వామీ ప్రభుః స్యాత్-'సోమో
స్మాకం బ్రాహ్మణానాగ్ం రా' జేతిశ్రుతేః. దర్శపూర్ణమాసాదియాగహేతుతయా చంద్రస్య
ద్విజరాజత్వమ్.

టీ. బాల్యే = ఉపనయనము కాకమున్ను, కామం=ఇచ్ఛవచ్చినట్లుగా, అవృ
త్తః = ఆచారహీనుఁడు, అస్తు=కావచ్చును. వృద్ధః=ముసలివై, అధికం=మిక్కిలి,

అన్యోఽప్యర్థః. యః గరుడః అశేషచక్షుశ్శ్రవణప్రతికూలోపి అశేషాణాం సమస్తానాం చక్షుషీ నేత్రే ఏవ శ్రవణే కర్ణౌ యేషాం తేషాం అశేషచక్షుశ్శ్రవణానాం సమస్తసర్పాణాం ప్రతికూలోపి శత్రు రపి వినతాయాః స్వమాతుః ఆనందకర శ్చేత్ సః పుమాన్ గరుత్మాన్ ఆప్తాన్ సాధూన్ నందయతీతి స తథోక్తః స్యాత్. మాతృసేవక స్సజ్జనై రభినంద్యత ఇతి భావః. అథవా ఆప్తః నందకః ఖడ్గవిశేషః యస్య స తథోక్తః విష్ణు రిత్యర్థః స పుమాన్ గరుడః ఆప్తనందకో విష్ణు ర్భవేత్ వైన తేయోస్మి పక్షిణా మితి భగవద్వచనాత్.

టీ. యః=ఏపురుషుఁడు, అశేషచక్షుశ్శ్రవణప్రతికూలః - అశేష = అందఱ యొక్క, చక్షుః శ్రవణ = నేత్రములకు వీనులకు, ప్రతికూలః=శత్రువు, భవన్నపి = అయినను, అనఁగా దౌర్జన్యముచేత చూడక వినకపోయినను, వినతానన్దహేతుః-వినత =నమ్రులైనవారియొక్క, ఆనన్ద=సంతోషమునకు, హేతుః = కారణ మయ్యెనేని, సః=ఆ, పుమాన్ =పురుషుఁడు, ఆప్తనన్దకః - ఆప్త = సత్పురుషులను, నన్దకః = సంతసింపఁజేయువాఁడగును.

అర్థాంతరము. యః=ఏగరుడుఁడు, అశేషచక్షుశ్శ్రవణ ప్రతికూలః-అశేష= సమస్తమైన, లేక శేషసర్పవ్యతిరిక్తులైన, చక్షుశ్శ్రవణ = సర్పములకు, ప్రతికూలః= విరోధి, భవన్నపి = అయినను, వినతానన్దహేతుః - వినతా=వినతయనెడి తనతల్లి యొక్క, ఆనన్ద=సంతోషమునకు, హేతుః=కారణమాయెనో, సః=అట్టి, పుమాన్ =పురుషుఁడైన గరుడుఁడు, ఆప్తనందకః - ఆప్త = సాధువైన, నందకః=కులపాలకుఁడు అగుచున్నాఁడు. "శ్లో. నందకః కులపాలకే, హర్షకే విష్ణుఖడ్గేచ" అని హేమచంద్రుఁడు.

తా. సమస్తజనులను చూడకయు వారిమాటవినకయుఁ నుండినను ఏపురుషుఁడు సత్పురుషులకు సంతోషకరుఁడగుచున్నాఁడో వానిని సజ్జనుఁడనియే భావింపఁదగును. అనఁగా, దోషముగలవాఁడైనను కొన్ని గుణములుండెనేని యాగుణములు దోషములను గప్పుచున్నవనిభావము. గరుడుఁడు సకలసర్పములకువిరోధియైనను ఆదిశేషునితో కలహమొనర్పక తనతల్లియైన వినతకు మిక్కిలి సంతోషమాచరించి తనకులముసుద్ధరించినవాఁడగుటచే ఆప్తనందకుఁడని ప్రసిద్ధినిబొందెను. ౭౨

శ్లో. హతకామం చిరం లోకం ప్రభో రుగ్రస్య వీక్షణాత్,
కుర్యా ద్యో నిజయా లక్ష్మ్యా సకామం పరమః పుమాన్. ౭౩

వ్యా.—హతకామమితి. యః పురుషః ఉగ్రస్య క్రూరస్య ప్రభోః రాజాదే ర్వీక్షణాత్ రాజాదికర్తృకదర్శనా ద్ధేతోః చిరం బహుకాలం హతకామం వినష్టాఖిల షితప్రయోజనం లోకం జనం నిజయా స్వకీయయా లక్ష్మ్యా ధనధాన్యసంపదా సకామం అభిలషితార్థయుక్తం కుర్యాత్. స పరమః పుమాన్ పరమపురుషః విష్ణు రేవ తత్స దృశ ఏవ.

అన్యోఽప్యర్థః.ఉగ్రస్య ప్రభో రీశ్వరస్య.ని.'ఉగ్రః కపర్దీ శ్రీకంఠ' ఇత్యమరః. ఈక్షణా త్ఫాలలోచనావలోకనాత్ చిరం చిరకాలం హతకామం మన్మథరహితం లోకం జగత్ కర్మ ఈశ్వరః నిజయా నిత్యయా లక్ష్మ్యా మాయయా కరణేన స కామం పున రుజ్జీవితమదనం కుర్యాత్. స శివః పరమః పుమాన్ పరమపురుషః అగమ్యామహి మేతి యావత్. మృతజీవనస్య విస్మయహేతుత్వా దితి భావః.

టీ. యః=ఏపురుషుఁడు, ఉగ్రస్య=కోపముగల, ప్రభోః=రాజుయొక్క, వీక్ష ణాత్=క్రూరదృష్టివలన, చిరం=చాలకాలముదాఁక, హతకామం - హత = నష్టమైన, కామం=ఇష్టార్థముగల, లోకం=జనమును, నిజయా=తనసంబంధమైన, లక్ష్మ్యా = సంపత్తు చేత, సకామం=ఇష్టార్థములతోఁగూడినవానిగా, కుర్యాత్ =చేయుచున్నాఁడో, సః= వాఁడు, పరమః=శ్రేష్ఠుఁడైన, పుమాన్ =విష్ణుసదృశుఁడేయగును.

అర్థాంతరము. ప్రభోః=స్వామియైన, ఉగ్రస్య=పరమేశ్వరునియొక్క, వీక్ష ణాత్ =ఫాలనేత్రదృష్టి వలన, చిరం=పెద్దకాలము, హతకామం-హత=దహింపఁబడిన, కామం=మన్మథుఁడుగల, లోకం=జగత్తును, యః=ఏయీశ్వరుఁడు, సకామం=మన్మథ సహితముగా, కుర్యాత్ =చేయుచున్నాఁడో, సః=ఆశివుఁడు, పరమః = శ్రేష్ఠుఁడైన, పుమాన్ =పురుషుఁడు అగుచున్నాఁడు.

తా. రాజుయొక్కకోపమునకు పాత్రుఁడై నష్టసంపదగలపురుషుని తనసంపదచే సంతోషింపఁజేసినపురుషుఁడు పురుషశ్రేష్ఠుఁడనియర్థము. ద్రోహ మొనర్చుటచే ఫాలనే త్రదగ్ధుఁడైనమన్మథుని రతీదేవిప్రార్థనచే మరలజీవింపఁజేసిన పరమేశ్వరుఁడే శ్రేష్ఠుఁడు.

శ్లో. జడేన రాజ్ఞా లబ్ధోస్తు సకలో నిజమణ్డలః,
విరోధ్యాక్రమ్య గృహ్ణీయా త్తం తథాపి మహాత్తమః. ౭౭

వ్యా.—జడేనేతి. జడేన అజ్ఞేన రాజ్ఞా నృపేణ కర్త్రా సకలో నిజమండలః స్వదేశః లబ్ధః అస్తు స్వదేశః ప్రాప్తోఽస్తు. తథాపి కస్మిం శ్చి త్కాలే మహాత్తమః అత్యంతమహాన్ అతిశాయనే తమః విరోధీ శత్రుః కశ్చి దితి శేషః. తం దేశ మాక్ర మ్యాధిష్ఠాయ గృహ్ణీయా దపహరేత్ మూఢస్య రాజ్యం వినశ్యతీతి భావః.

అన్యోఽప్యర్థః. జడేన శీతలేన. ని. 'సుషిమ శ్శిశిరో జడ' ఇత్యమరః. రాజ్ఞా చంద్రమసా. ని. 'రాజా ప్రాభౌ నృపే చంద్ర' ఇతి విశ్వః, సకలః కలాసహితః నిజమండలో లబ్ధోపి భవతు, తథాపి తస్మి న్కాలే విరోధీ శత్రుభూతం మహాత్ బలే నేతి శేషః తమః రాహుః కర్తా. ని. 'తమోంధకారే రాహౌ చ పాపే నరకశోక యో' రితి విశ్వః. తం చంద్రం ఆక్రమ్య బలా దాకృష్య గృహ్ణీయాత్.

టీ. జడేన=తెలివిలేని, రాజ్ఞా=ఏలిక చేత, సకలః=సమస్తమైన, నిజమణ్డలః= స్వదేశము, లబ్ధః=పొందఁబడినది, అస్తు=అవుగాక; తథాపి=అట్లైనను, మహత్తమః= మిక్కిలిగొప్పవాఁడైన, విరోధీ=శత్రువు, తం=ఆదేశమును, ఆక్రమ్య=వశపఱచుకొని, గృహ్ణీయాత్=అపహరించును.

అర్థాంతరము. జడేన=చల్లనైన, రాజ్ఞా=చందురునిచే, సకలః = కలతోఁగూడి నట్టి, నిజమణ్డలః=తనదైనబింబము, లబ్ధః=పొందఁబడినది, అస్తు=అవుగాక; తథాపి = అట్లైనను, విరోధీ=శత్రులైన, మహాత్=బలాధికుఁడైన, తమః=రాహువు, తం=ఆచందురుని, ఆక్రమ్య=ఆక్రమించి, గృహ్ణీయాత్=పట్టుకొనును.

తా. బాలిశుం డగురా జొకవేళ ప్రభుత్వమును పొందినను తనకంటె నెక్కువ బలముగలవిరోధియైన యొకఁడు ఆదేశమును బలిమిచే నాక్రమించి తీసికొనును. చల్లనైనచంద్రుఁడు కలలచే పూర్ణమైనతనబింబమును పున్నమనాఁడుపొందినను, రాహుగ్రహము విరోధముచేత నాక్రమించి యాచంద్రునిఁ బట్టుకొనును. ౭౪

శ్లో. దృష్ట్వాగ్రే భూభృతః కన్యాం శమస్థోపి వికారవాన్,
అతనుం కామ మాతన్వ న్నష్టాత్మే త్యుచ్యతే బుధైః. ౭౫

వ్యా.—దృష్ట్వేతి. అగ్రే పురతః భూభృతః రాజ్ఞః. ని. 'భూభృ ద్భూమి ధరే నృప' ఇత్యమరః. కన్యాం కుమారీం రాజపుత్రీం దృష్ట్వా శమస్థోపి ముముక్షుతయా నిష్కామోపి కామ మభిలాషం తద్విషయం అతనుం బహుళం ఆతన్వ న్కుర్వన్ వికారవా న్భవేత్. స పురుషః బుధై ర్విద్వద్భిః నష్టాత్మా దుష్టబుద్ధి రిత్యుచ్యతే. ని. 'ఆత్మా బుద్ధౌ ధృతౌ దేహ' ఇతి యాదవః. పతితత్వా త్తస్యేతి భావః.

అన్యోఽప్యర్థః. అగ్రే భూభృతః కన్యాం పార్వతీం దృష్ట్వా శమస్థోపి తపోనిష్ఠోపి తపస్య న్నపీ త్యర్థః, కామం మదనం అతనుం శరీరరహితం ఆతన్వన్ దహన్నిత్యర్థః, మనసి వికారవాన్ సంక్షోభవాన్ భవేత్. స శివః బుధైః దేవైః విద్వద్భిః వ్యాసాదిభి ర్వా అష్టాత్మా అష్టమూర్తి రిత్యుచ్యతే కథ్యతే.'భూతార్కచంద్రయజ్వానో మూర్తయో ష్టౌ ప్రకీర్తితాః.'

టీ. అగ్రే=ముంగల, భూభృతః=రాజుయొక్క, కన్యాం=పడుచును, దృష్ట్వా=చూచి, శమస్థోఽపి=కామాదులు లేనివాఁడైనను, కామం=అభిలాషను, అతనుం=ఎక్కువగా, ఆతన్వన్=చేయువాఁడై, వికారవాన్=మోహముగలవాఁడు, నష్టాత్మా-నష్ట=నాశమైన, ఆత్మా=బుద్ధిగలవాఁడని, బుధైః=విద్వాంసులచేత, ఉచ్యతే=చెప్పఁబడుచున్నాఁడు.

అర్థాంతరము. అగ్రే=ఎదుట, భూభృతః=మంచుకొండయొక్క, కన్యాం=కూఁతురైనఉమాదేవిని, దృష్ట్వా=చూచి,శమస్థోఽపి=కామాదిరహితుఁడై తపంబొనర్చువాఁడైనను, కామం=మన్మథుని, అతనుం=శరీరములేనివానిగా, ఆతన్వన్=చేసినవాఁడై, వికారవాన్ = మనోవికారముగల ఈశ్వరుఁడు, బుధైః = పండితులచే, లేక దేవతలచేత, అష్టాత్మా - అష్ట=ఎనిమిదివిధములైన, ఆత్మా=శరీరములుగలవాఁడు, ఇతి=ఇట్లని, ఉచ్యతే=చెప్పఁబడుచున్నాఁడు.

తా. ఇంద్రియములను నిగ్రహించి కామక్రోధాదులను మానినవాఁడైనను, తన ముంగలనున్న రాజకుమారికనుగాంచి కామమోహితుఁడై వికారముగలవాఁడయ్యెనేని యట్టివానిని విద్వాంసులు బుద్ధిలేనివానిగాఁ దెలియుచున్నారు.

దక్షిణామూర్తియై హిమవత్పర్వతమున యోగనిష్ఠచేనుండి తనకపకారమొనర్చిన మన్మథుని ఫాలనేత్రాగ్నిచే దహించి పిదప రతీదేవిప్రార్థనచే నామదనునకు శరీరము లేకయే ప్రాణంబొసంగి తనముంగలమెలంగు హిమవత్పర్వతకుమారికయైన పార్వతినిఁ గాంచి వికారమును బొందినవాఁడైన శివునిని దేవతలును వ్యాసాది విద్వాంసులును అష్టమూర్తి యనిచెప్పుచున్నారు. అనఁగా: "శ్లో. భూతార్కచన్ద్రయజ్వానో మూర్తయోఽష్టౌ ప్రకీర్తితాః." పృథివి, జలము, అగ్ని, వాయువు, ఆకాశము, చంద్రుఁడు, సూర్యుఁడు, యజ్ఞముచేయువాఁడు. అనునివి.

శ్లో. తం ప్రభుం ప్రాప్య విశ్వస్య రతిః కథ మివోల్లసేత్,
క్రోధజ్వలితయా దృష్ట్యా యేన కామో నిహన్యతే. ౮౭

వ్యా.—తమితి. విశ్వస్య లోకస్య ప్రభుం తం ప్రసిద్ధం రాజాదికం ప్రాప్య యాచకజనస్య రతిః ప్రీతిః కథ మివ ఉల్లసేత్, అర్థ్యేత నేత్యర్థః. తత్ర హేతుః, యేన రాజాదికేన కర్త్రా క్రోధేన లోభహేతుకేన జ్వలితయా ఉగ్రయా దృష్ట్యా కరణేన ఆత్మాభిలషితం కార్యం నిహన్యతే వ్యర్థీక్రియతే క్రుద్ధం లుబ్ధం ప్రభు మాసాద్య అర్థినాం న ప్రీతి రుదేతీత్యర్థః.

అన్యోఽప్యర్థః. విశ్వస్య జగతః ప్రభుం స్వామినం తం ప్రసిద్ధం త్రిలోచనం

ప్రా ప్యాధిగమ్య రతిః కామప్రియా. ని. 'రతి స్స్మరప్రియాయాం చ రాగే చే'తి విశ్వః. కథ మివ కేన హేతునా ఉల్లసేత్ హృష్యేత్ నేత్యర్థః. తత్ర హేతు మాహ. యేన త్రిలోచనేన కర్త్రా క్రోధేన తపో విఘాతజేన జ్వలితయా దీప్తయా దృష్ట్యా ఫాలలోచనేన కరణేన కామః రతిపతిః నిహన్యతే దహ్యతే.

టీ. యేన = ఏరాజుమొదలగుజనముచేత, క్రోధజ్వలితయా-క్రోధ=కోపముచేత, జ్వలితయా=ఉగ్రమైనట్టి, దృష్ట్యా = చూపుచేత, కామః = ఇష్టార్థము, నిహన్యతే= వ్యర్థముగాచేయఁబడుచున్నదో, విశ్వస్య=లోకమునకు, ప్రభుం = నాయకుఁడైన, తం = ఆరాజు మొదలగుజనమును, ప్రాప్య = పొంది, రతిః = యాచకులసంతోషము, కథమివ=ఏరీతిగ, ఉల్లసేత్ = ప్రకాశించును. అనఁగా, ప్రకాశించదనుట.

అర్థాంతరము. యేన=ఎవనిచేత, క్రోధజ్వలితయా - క్రోధ=తపము చెడుటచేఁ గలిగినరోషముచేత, జ్వలితయా = మండుచునుండు, దృష్ట్యా = ఫాలనేత్రావలోకనముచేత, కామః = మన్మథుఁడు, నిహన్యతే=దహింపఁబడుచున్నాఁడో, విశ్వస్య = ప్రపంచమునకు, ప్రభుం = స్వామియైన, తం=ఆపరమేశ్వరుని, ప్రాప్య = పొంది, రతిః = రతీదేవి, కథమివ=ఏవిధమున, ఉల్లసేత్=సంతసించును, అనఁగా లేదనుట.

తా. తపోవిఘ్నంబువలన గలిగినరోషముచేత మన్మథుని ఫాలనేత్రాగ్నిచేఁ గాల్చిన పరమేశ్వరుని వేఁడుకొను రతీదేవికి నెవ్విధమున సంతోషములేదో, అవ్విధమునసే కోపదృష్టిచేత యాచకుల ఇష్టార్థములనుచెఱిపిన రాజు మొదలగువారిని పొందిన యాచకులకోరికలు ఫలింపవని యర్థము. రతీదేవి పరమేశ్వరుని ప్రార్థింపఁగా నామె కోరికరీతిగా మన్మథుఁడు అశరీరుఁడు కాకపోయెననియుం, లోభు లగుప్రభువు చెంగట యాచకుల ప్రార్థనలు చెల్లవనియు భావము.

శ్లో. జనిత్వాపి మహావంశే వక్రాః కేచన కణ్టకాః,
కుర్యు ర్జనపదక్లేశం సాధుమార్గస్య దూషకాః. ౮౭

వ్యా.—జనిత్వేతి. వక్రాః అనృజవః కుటిలబుద్ధయ ఇతి యావత్. కే చ న కంటకాః దుర్జనా ఇత్యర్థః. మహావంశే మహాకులే జనిత్వాపి మహాకులీనా అపి సాధూనాం సతాం మార్గస్య సదాచారస్య దూషకా స్సంతః జనపదస్య దేశస్య క్లేశం దుఃఖం కుర్యుః. సదాచారభ్రంశా దవగ్రహాదిద్వారా సర్వే పి జనాః క్లిశ్యంతీ త్యర్థః. యద్వా వంశే జనిత్వా కే చ న కంటకాః చోరాదయః సాధుమార్గస్య సుగమస్య అధ్వనః దోషకరా భూత్వా జనపదస్య రాష్ట్రస్య క్లేశం బాధాం కుర్యుః.

అన్యోఽప్యర్థః. మహావంశే మహతి వేణౌ జనిత్వాపి వక్రాః కుటిలాః కే చ న

కంటకాః సూచ్యగ్రాణి కర్తారః సాధోః ప్రశస్తస్య మార్గస్య దూషకాస్సంతః కంటకావృతస్య పథో దుర్గమత్వా దితి భావః. జనస్య తత్పథగామినః పదానాం చరణతలానాం క్లేశం కుర్యుః. చరణతలలగ్నస్య కంటకస్యాపి వేదనాహేతుత్వా దితి భావః.

టీ. వక్రాః = కుటిలబుద్ధిగల, కేచన = కొందఱు, కణ్టకాః = క్షుద్రశత్రువులు, "శ్లో. కణ్టకః క్షుద్రవైరిణే, వేణౌద్రుమాఙ్గే రోమాఞ్చే" అని హేమచంద్రకోశము. మహావంశే=గొప్పకులమందు, జనిత్వాపి=పుట్టియుండినను, సాధుమార్గస్య-సాధు=సత్పురుషులయొక్క, మార్గస్య=మంచియాచారమునకు, దూషకాః = దోషము గలుగఁజేయువారై, జనపదక్లేశం-జనపద=రాష్ట్రమునకు, క్లేశం = దుఃఖమును, కుర్యుః =చేయుదురు.

అర్థాంతరము. మహావంశే=గొప్ప వెదురునందు, జనిత్వాపి=పుట్టినను, వక్రాః=వంకరలైన, కేచన=కొన్ని, కణ్టకాః=ముండ్లు, సాధుమార్గస్య - సాధు=చక్కనైన, మార్గస్య=త్రోవకు, దూషకాః = చెట్టకలుగఁజేయునవియై, జనపదక్లేశం - జన=మనుష్యులయొక్క, పద=పాదములకు, క్లేశం=కష్టమును, కుర్యుః=చేయుచున్నవి.

తా. ప్రఖ్యాతమైన వంశమునందు జనించినవారైనను నీచులగువారు కొందఱు సదాచారములను వ్యభిచారాదిదోషములచే చెఱుపుచు ధర్మహానియగుటచే సంభవించెడియవగ్రహాది దోషములవలన దేశమును నాశముచేయుచున్నారనియు, లేక, దొంగతనముచేయుటవలన రాజ్యమునకు తొందర చేయుదురనియును అర్థము. గొప్పదైన వెదురునందుపుట్టిన వక్రములైన ముండ్లు మంచిమార్గమందు పడుటచే నాత్రోవనుదూషితముగాఁజేసి నడుచుజనులపాదములందు గ్రుచ్చుకొనికష్టముకలుగఁజేయు ననియునర్థము.

శ్లో. క్షుద్రాన్ హిత్వా సవయసో ప్యప్రసన్నాన్ జడాశయాన్,
విప్రః స్థితోఽహం స ఇవ ప్రాప్నుయా న్మానసం సుఖమ్. ౮౮

వ్యా.—క్షుద్రానితి. జడాశయాన్ అజ్ఞాన్ అప్రసన్నాన్ కలుషితచిత్తాన్ క్షుద్రా నిత్యర్థః. సమానం వయః యేషాం తే సవయసః. ని. 'స్నిగ్ధో వయస్య స్సవయాః' ఇత్యమరః. తాన్ క్షుద్రాన్ నీచాన్ పురుషాన్ హిత్వా త్యక్త్వా, జహాతే శ్చక్త్వీతి హిః రాదేశః. స్థితః విప్రః బ్రాహ్మణః మానసం మనసి భవం సుఖం లోభినం నీచం ప్రభుపాళం ఏనం త్యక్త్వా ఆశానిర్ముక్తః సుఖ మాస్తే సుఖరూపం ప్రాప్నుయాత్. ఆశాత్యాగ ఏవ సుఖహేతు రితి భావః. అథ వా మానస ఇతి సప్తమ్యంతః పాఠః. హంసో మరాళ ఇవ. సోఽపి సవయసః కాకాదిపక్షియుక్తాన్ అప్రసన్నాన్ కలుషాన్ క్షుద్రాన్ అల్పాన్ జలాశయాన్ హ్రదాన్ హిత్వా మానసం మానససరః నివాసభూత

ష్యత్యర్థః. సుఖం జలవిహారాదిరూపం ప్రాప్నుయాత్. వర్షాసు ఖలు హంసాః మానసే నివసంతి.

టీ. జడాశయాన్ - జడ=మందమైన, ఆశయాన్=బుద్ధిగల, అప్రసన్నాన్=కలుషచిత్తులైన, సవయసః=సమానమైనవయస్సుగల, క్షుద్రాన్=నీచులను, హిత్వా=విడిచి, స్థితః=ఉండెడి, విప్రః=బ్రాహ్మణుఁడు, సవయసః=కాకిమొదలగుపక్షులతోఁ గూడినట్టియు, అప్రసన్నాన్=తేటలేనట్టియు, క్షుద్రాన్ = అల్పములైన, జడాశయాన్=సరస్సులను, హిత్వా=విడిచి, విప్రస్థితః = వెడలినట్టి, హంసః = హంసము, మానసం = మానససరోవరసంబంధమైన, సుఖమివ=సంతోషమునువలెనే, మానసం= మనస్సునందుఁబుట్టిన, సుఖం = సంతోషమును, ప్రాప్నుయాత్ = పొందుచున్నాఁడు.

తా. కమలములేకుండుటచే కాకి మొదలగు క్షుద్రపక్షులుగలిగి గంభీరము లేమిచే తేటలేకయుండు అల్పసరస్సులను పరిత్యజించి హంసపక్షి యెవ్విధమున మానస సరోవరసౌఖ్యమును బొందుచున్నదో, అవ్విధమున బ్రాహ్మణుఁడు మందమతులు క్రూర చిత్తులు నైన సమానవయస్కులైన నీచులను విడిచి ఆకారహితమైన మనస్సౌఖ్యమును బొందుచున్నాఁడు. జడాశయ అనుచోట డలల కభేదముగాన జలాశయ మని యగు చున్నది. వర్షాకాలములందే క్షుద్రసరస్సులందు జలంబుండుట ప్రసిద్ధము. ఆకాలమున హంసలకు రోగము గలుగుటచే మానససరోవరమునుగూర్చి పారిపోవు చున్నవని భావము.

శ్లో. యశోదయా శీల రూప మాధుర్యై రపి సర్వతః
సబాలోఽపి పుమాన్ వృద్ధః సాధుబృన్దావనే రతః ౮౯

వ్యా.—యశ ఇతి. యశః సత్కీర్తిః దయా కృపా శీలం సదాచారః రూపం సౌందర్యం మాధుర్యం హితభాషితా ఏతైర్గుణై ర్వ్యస్తైస్సమస్తైర్వా త్యపి శబ్దార్థః సర్వతః సమంతతః ఉపలక్షిత ఇతి శేషః. కించ సాధుబృందస్య సజ్జన సమూహస్య అవనే రక్షణే రతః ఆసక్తః ఏవంవిధః పుమాన్ బాలోపి అల్పవయా అపి వృద్ధః జ్యాయాన్. ఏవం గుణాః పూజ్యతా స్థానం గుణిషు చ లింగం న చ వయ ఇతి భావః.

అన్యోఽప్యర్థః. పూర్వోక్తై ర్యశః ప్రభృతిభి ర్గుణై స్సర్వతః సర్వస్మిన్ లోకే ప్రసిద్ధః అథవా యశోదయా గోపికయా సహిత శ్శీలాదిభి శ్చాపి సాధుబృందా వనే సజ్జనసమూహరక్షణే రతః 'పరిత్రాణాయ సాధూనా' మిత్యాదిభగవద్గీతా. స హరిః

బాలో౽పి స్వమాయయా బాలదేహో పీత్యర్థః వృద్ధ ఇవ పూజ్యః అథ వా బృందావనం నామ హరేః క్రీడాస్థానవిశేషః తత్ర వర్తత ఇతి.

టీ. యశోదయాశీలరూపమాధుర్యైరపి - యశః = కీర్తియు, దయా = కరుణయు, శీల=సదాచారము, రూప=సౌందర్యము, మాధుర్యైః=మధురత్వము, అనఁగా తియ్యఁగ మాటలాడుటయును, వీనితోడ, సమంతతః = అంతటను, (ఉపలక్షితః=కూడినట్టియు,) సాధుబృన్దావనే - సాధు=సత్పురుషులయొక్క, బృన్ద = సమూహము యొక్క, అవనే=రక్షణమందు, రతః=ఆసక్తికలిగినట్టి, సః=ఆ, పుమాన్=పురుషుఁడు, బాలో౽పి=చిన్నవాఁడైనను, వృద్ధః=ముసలివాఁడు, అగుచున్నాఁడు.

అర్థాంతరము. యశోదయా = తల్లియైన యశోదాదేవియింట నుండునట్టియు, శీలరూపమాధుర్యైరపి = సదాచార సౌందర్యహితభాషిత్వములచేత, సర్వతః = అంతటను, ప్రసిద్ధుఁడైనట్టియు, బృన్దావనే = గోకులబృందావనమనుస్థలమందు, సాధు = చక్కఁగా, రతః=ఆసక్తిగలవాఁడును, అథవా, సత్పురుషసమూహ సంరక్షణమం దాసక్తిగలయట్టి, సఃపుమాన్=ఆశ్రీకృష్ణమూర్తి, బాలో౽పి=చిన్నవాఁడైనను, వృద్ధః=ముసలివానివలె పూజ్యుఁడు, అగుచున్నాఁడు.

తా. బాలుఁడగుటచే యశోదాదేవియింట నుండువాఁడై దయాశీలమాధుర్యాది గుణయుక్తుండై బృందావనమందు క్రీడించుచు సత్పురుషులను రక్షించు శ్రీకృష్ణమూర్తి యేలాగున బాలుఁడైనను వృద్ధునివలె పూజ్యుఁడగుచున్నాఁడో ఆలాగుననే ఏవాఁడైనను కీర్తియు, కరుణయు, రూపము, మంచిమాటలాడుటయు గలిగి సజ్జనులను గాపాడుటయం దాసక్తియుఁగలవాఁడో అతఁడు వయస్సుచే చిన్నవాఁడైనను గుణములచే పెద్దవాఁడగుటంబట్టి వృద్ధునివలె పూజింపఁదగినవాఁడు. బాలత్వ, వృద్ధత్వములకు వయసు కారణముకాదు. "నతేన వృద్ధో భవతి యేనాస్య పలితం శిరః, యో వైయువాప్యధీయాన స్తం దేవా స్థవిరం విదుః." అను మనువచనమువలన పండితుఁడగువాఁడే వృద్ధుఁడని భావము. యశస్సు,దయ, మంచి యాచారము, హితవక్తృత్వములే పాండిత్యలక్షణము. 'యత్రాకృతి స్తత్ర గుణాః' అని యుండుటచే సౌందర్యముగలవాఁడు సద్గుణములు గలవాఁడుగానే యుండును.

శ్లో. ద్విపాశ్చ దురమాత్యాశ్చ ప్రవృద్ధా యత్ర భూభృతిః,
తస్మై వ శృఙ్గభఙ్గాయ మదా త్పరిణమన్తి హి. ౯౦

వ్యా.—ద్విపా ఇతి. ద్విపాః గజాః యత్ర భూభృతి పర్వతే స్వాశ్రయభూతే ప్రవృద్ధాః వృద్ధిం గతాః తృణాదిగేతి శేషః. తథాపి మదాత్ మదోదయా ద్ధేతోః

తస్యైవ పర్వతస్య శృంగం శిఖరం తస్య భంగః ఉత్ఖననం తస్మై పరిణమంతి అల మర్థ యోగా చ్చతుర్థీ. హి శబ్దః పాదపూరణే అవధారణే వా.

అన్యోఽప్యర్థః. దురమాత్యాః దుష్టమంత్రిణోఽపి యత్ర భూభృతి రాజ్ఞి ప్రవృద్ధా భవంతి. తథాపి మదాత్ గర్వాతిశయా ద్ధేతోః తస్య రాజ్ఞః శృంగస్య ప్రాధాన్యస్య. ని. 'శృంగం ప్రాధాన్యసాన్వోశ్చ' త్యమరః. భంగాయ నాశాయ పరిణమంతి. స్వామినో జీవితభూతా అపి దుర్మంత్రిణః తస్యైవ ద్రుహ్యంత ఇతి భావః.

టీ. ద్విపాః=ఏనుఁగులు, యత్ర=ఏ, భూభృతి=పర్వతమునందు, ప్రవృద్ధాః =పెంపునడసినవియో, మదాత్ = మదముగలుగుటవలన, తస్యైవ = ఆపర్వతముయొక్కయే, శృఙ్గభఙ్గాయ-శృఙ్గ=శిఖరముయొక్క, భఙ్గాయ=నాశముకొఱకు, పరిణమన్తిహి=సమర్థము లగుచున్నవి.

అర్థాంతరము. దురమాత్యాశ్చ = దుష్టులైనమంత్రులు, యత్రభూభృతి = ఏ రాజునందు, ప్రవృద్ధాః = వృద్ధినిఁబొందెదరో, మదాత్ =గర్వమువలన, తస్యైవ = ఆరాజుయొక్కయే, శృఙ్గభఙ్గాయ-శృఙ్గ=ప్రభుత్వముయొక్క, "శృఙ్గం చిహ్న విషాణయోః, క్రీడామ్బుయన్త్రేశిఖరే ప్రభుత్వోత్కర్షసానుషు." అని హేమచంద్రకోశము. భఙ్గాయ=నాశనముకొఱకు, పరిణమన్తిహి=సమర్థులగుచున్నారు.

తా. తాము పెంపుచెందిన కొండయొక్కశిఖరముల నుత్పాతక్రీడచే భారలించి నాశమొనర్చు మదపు టేనుఁగులంబోలి దుష్టులగు మంత్రులు తా మేరాజువలన వృద్ధి నొందిరో, అట్టి యేలికయొక్క ప్రభుత్వనాశనమునకు గర్వముచే నాయత్తపడుదురు. రాజగువాఁడు మంచిమంత్రినుంచికొనవలయునుకాని, దుష్టుని యుంచరాదని భావము. "శ్లో. నిరుస్థానః సతాం మార్గం భక్షయన్తి మహీపతిమ్, దుష్టాత్మానస్తు సచివా స్తస్మాత్సుసచివో భవేత్." అని కామందకము.

శ్లో. వృతా స్సుహృద్భి ర్యే సర్వై ర్ద్విజిహ్వై ర్జిహ్మచారిభిః,
దుర్వ్యాఖభృతో నసేవ్యాస్తే జనై ర్జీవనకాఙ్క్షిభిః. ౬౧

వ్యా.—వృతాఇతి. ద్వే జిహ్వే రసనే సత్యానృతరూపే యేషాం తైః ద్విజిహ్వైః సూచకైః. ని. 'ద్విజిహ్వౌ సర్పసూచకౌ' విత్యమరః. అత ఏవ జిహ్మం కుటిలం యథా తథా చరితుం శీలం ఏషా మస్తీతి తథోక్తైః తాచ్ఛీల్యే ణిని ప్రత్యయః. తైస్సర్వై స్సుహృద్భిః బంధురూపైః పురుషైః యే దుర్వ్యాఖభృతః దుష్టరాజానః వృతా ఆశ్రితాః తే దుర్వ్యాఖభృతః జీవనం జీవనహేతుం ధనాధికం కాంక్షంతే అభిలషంతీతి

తే తథోక్తాః తైర్జీవనకాంక్షిభిః కర్తృభిః న సేవ్యా నాశ్రయణీయాః దుష్టపరిజనావృతత్వాద్రాజ్ఞాం దుష్టత్వం యాచకైరనాశ్రయణీయతా చేతి ఫలితార్థః.

అన్యోఽప్యర్థః. జిహ్మం కుటిలం యథాతథా చరితుం గంతుం శీలం ఏషా మస్తీతి జిహ్మచారిణః సర్పగమనం ఖలు కుటిలం భవతి తైర్ద్విజిహ్వైః సర్పైః యే పర్వతాః వృతాః వ్యాప్తాః తే దుర్భూభృతః దుష్టపర్వతాః సర్పవ్యాప్తత్వేన పర్వతానాం దుష్టత్వం-జీవనం జీవనహేతుం ఫలాదికం కాంక్షంత ఇతి తైః జనైః న సేవ్యాః నాధిగమ్యాః.

టీ. ద్విజిహ్వైః = సత్యాసత్యరూపములగు రెండు నాలుకలుగల, అనఁగా కొండెము పలికెడివారు గనుకనే, జిహ్మచారిభిః - జిహ్మ = తప్పుకలుగునట్లుగా, చారిభిః =ప్రవర్తించుస్వభావముగల, తైః=అట్టి, సర్వైః = సమస్తమైన, సుహృద్భిః=బంధువులైనపురుషులచే, యే=ఏరాజులు, వృతాః = పరివేష్టింపఁబడియున్నవారో, తే=అట్టి, దుర్భూభృతః =దుష్టరాజులు, జీవనకాఙ్క్షిభిః=బ్రతుకు నపేక్షించెడి, జనైః=మనుష్యులచేత, నసేవ్యాః=ఆశ్రయింపఁదగినవారుకారు.

అర్థాంతరము. జిహ్మచారిభిః - జిహ్మ = వంకరగా, చారిభిః = తిరుగుచుండెడి, తైః=అట్టి, ద్విజిహ్వైః = పాములచేత, యే=ఏపర్వతములు, వృతాః = ఆవరింపఁబడియున్నవో, తే=అట్టి, దుర్భూభృతః = చెడ్డపర్వతములు, జీవనకాంక్షిభిః - జీవన =జీవనహేతువైన ఫలములు మొదలగువానిని, కాఙ్క్షిభిః = కోరుచుండెడి, జనైః= మనుష్యులచేత, నసేవ్యాః=పొందఁదగినవికావు.

తా. పొట్టగా నడుచుచుండు సర్పములచే వ్యాప్తములైన కొండ లెవిధమున పరిహరింపఁదగినవో, అవ్విధమున కొండెముచెప్పుచు దుష్టాచారవంతులైన బంధువులతోఁ గూడినవారలగుటచే దుష్టులైన రాజులు జీవనము కోరువారిచే సేవింపఁదగరు ; దుష్టజన పరివృతుఁడగుటచే దుష్టుఁడైన రాజును యాచకులు సేవించరాదని భావము. ౯౧

శ్లో. పితృపత్యభిగుప్తాపి యాఽలం కాపథసఙ్గినీ,
సర్వదైవ క్రియానర్హా సా స్త్రీ దిగివ దక్షిణా. ౯౨

వ్యా.—పితృపతీతి. పితా జనకః పతిః భర్తా తాభ్యా మభిగుప్తాపి రక్షితాపి బాల్యయౌవనయో రితి శేషః. 'రక్షే త్కన్యాం పితా విన్నాం పతి' రితి యాజ్ఞవల్క్యస్మరణాత్. విన్నా మూఢా మిత్యర్థః. యా స్త్రీ అలం పర్యాప్తం. ని.'అలం భూషణ పర్యాప్తి'త్యమరః. కాపథః కుత్సితమార్గః దురాచార ఇతి యావత్. తేన సంగః అస్యా అస్తీతి కాపథసంగినీ, 'కాపథ్యక్షయోః' రితి కుశబ్దస్య కాదేశః, పథో విభాషే త్యప్రత్యయ

స్సమాసాంతః. అత ఏవ సర్వస్యాం దేవక్రియాయాం దైవకర్మణి యజ్ఞాదౌ వనర్హా అయోగ్యా భవతి. కథం?దక్షిణా దిగివ.సాపి పితృపతినా ధర్మరాజేన అభిగుప్తా రక్షితా తత్పతిత్వా త్తస్యేతి భావః. లంకాయాః పంథాః లంకాపథః తేన సంగినీ సంబంధవతీ లంకా దక్షిణస్యాం దిశి తిష్ఠతి. యా ద్వా కాపథేన వైతరణ్యాదికుత్సితమార్గేణ సంగినీతి కేచిత్. సర్వస్యాం దేవక్రియాయాం యజ్ఞాదౌ కర్మణ్యనర్హా పిత్ర్యైకకర్మణ్యేవ దక్షిణస్యాః దిశః ప్రాశస్త్యా దితి భావః. సాపి ఏవంవిధా భవతి.

టీ. యా=ఏవతె, పితృపత్యభిగుప్తాపి - పితృ = తండ్రిచేతను, పతి = మగనిచేతను, అభిగుప్తాపి=రక్షింపఁబడినదైనను, అలం=పూర్తిగా, కాపథసంగినీ - కాపథ = వ్యభిచారాది దురాచారముయొక్క, సంగినీ = సంబంధముగలది యగుచున్నదో, సా=అట్టి, స్త్రీ = ఆఁడుది, పితృపత్యభిగుప్తాపి-పితృపతి=యమునిచే, అభిగుప్తాపి = రక్షింపఁబడినదియైన, లంకాపథసంగినీ-లంకా=లంకాపట్నముయొక్క, పథ=మార్గముయొక్క, సంబంధముగల, లేక, అలం = పూర్ణముగా, కాపథ=వైతరిణీనది మొదలగు కుత్సితమార్గముయొక్క, సంగినీ=సంబంధముగలిగి, సర్వదైవక్రియానర్హా-సర్వ= సమస్తములైన, దైవక్రియా=దేవకార్యములైన యజ్ఞాదులందు, అనర్హా = యోగ్యము కానియట్టి, దక్షిణాదిగివ=దక్షిణదిక్కువలెనే, సర్వదా = ఎల్లప్పుడును, క్రియా=ధర్మకార్యములందు, అనర్హైవ=యోగ్యురాలు కానేకాదు.

తా. ధర్మరాజుచే పాలితంబై లంకామార్గమునుబొంది సమస్త దేవకార్యముల కనర్హమైన దక్షిణదిక్కువలెనే, తండ్రిచేతను మగనిచేతను బోషింపఁబడుచుండినను దురాచారమునుబొందిన స్త్రీ గృహకృత్యములకుఁగాని యజ్ఞాది దేవకార్యములకుఁగాని యోగ్యురాలుకాదు.

దేవకార్యములు దక్షిణాభిముఖముగా చేయరాదనుట ధర్మశాస్త్ర ప్రసిద్ధము. ఇచట "అలంకాపథసంగినీ" అనుటచే సామాన్యముగా దోషమాచరించిన స్త్రీని ప్రాయశ్చిత్తముచే గ్రహించవలయుననియు,పరపురుషునివలన గర్భముధరించిన స్త్రీని విడువవలయుననియు నుండుటవలన, మిక్కిలి దోషియైన స్త్రీవిషయమందు, "శ్లో. హృతాధికారాం మలినాం పిణ్డమాత్రోపజీవినీం, పరిభూతా మధశ్శయ్యాం వాసయే ద్వ్యభిచారిణీమ్" అని యాజ్ఞవల్క్యస్మృతి. "వ్యభిచారిణీం భార్యాం కుచేల పిణ్డపరిభూతాం నిర్వృత్తాధికారాం చాన్ద్రాయణం ప్రాయశ్చిత్తం ప్రాజాపత్యం వాచారయేత్." అని ఔశనస వాక్యము.

శ్లో. అనురోధస్థిత రసా నచ శక్యప్రతారణా,

సాధ్వీ సరిచ్చపత్యౌ స్యా ద్విరసే ప్యపరాఙ్ముఖీ. ౯౩

వ్యా.—అనురోధస్థితేతి. అనురోధః అనువర్తనం అనుసరణ మితి యావత్, తేన స్థితః అభివృద్ధో రసః అనురాగో యస్యా స్సా. ని. 'శృంగారాదౌ రసే వీర్యే గుణే రాగే ద్రవే రస' ఇత్యమరః. అత ఏవ శక్యం ప్రతారణం వంచనం యస్యా స్సా న భవతీతి అవంచనీయే త్యర్థః. ని. 'వంచనం తు ప్రతారణ' మిత్యమరః. సాధ్వీ పతివ్రతా. ని. 'సతీ సాధ్వీ పతివ్రతే' త్యమరః. కర్త్రీ విరసాపి పతికర్తృకానురాగేణ హీనాపి పత్యౌ భర్తరివిషయే అపరాఙ్ముఖీ అనుకూలా అనురక్తేతి యావత్ స్యాత్ భవేత్. విరస ఇతి సప్తమ్యంతపాఠేతు విరసే ఆనురాగహీనే పీత్యర్థః. సరిత్ నద్యపి రోధః తీరం అనులక్షీకృత్య స్థితో రసో జలం యస్యా స్సా కూలంకషప్రవాహే త్యర్థః. ని. 'కూలం రోధ శ్చ తీరం చే'త్యమరః. అత ఏవ శక్యం ప్రతారణం ప్రకర్షేణ తరణం యస్యా స్సా న చ భవతి పూర్ణతయా తరితు మశక్యే త్యర్థః, సా నదీవిరసేపి లవణమయత్వా దమధురప్రకృతా వపి పత్యౌ సముద్రవిషయే అపరాఙ్ముఖీ స్యాత్. ని. 'ముఖం రణే వక్త్రే ప్రారంభోపాయయో' రితి విశ్వః. ఉభయత్రాపి అభిముఖం గచ్ఛే దితి భావః.

టీ. అనురోధస్థితరసా-అనురోధ=అనుసరణమందు, స్థిత=వృద్ధినిబొందిన, రసా=అనురాగముగలదియుం, విరసేపి=అనురాగహీనుఁడైయుండినను, పత్యౌ=మగనివిషయమందు, అపరాఙ్ముఖీ=అనుకూలురాలైన, సాధ్వీ=పతివ్రత, శక్యప్రతారణా - శక్య=సాధింపఁదగిన, ప్రతారణా=వంచనముగలది, నచ=కాదు. అనఁగా వంచింపరాదనుట.

అర్థాంతరము. అనురోధస్థితరసా-అనురోధ = గట్టుననుసరించి, స్థిత = ఉండునట్టి, రసా = జలముకలదియు, పత్యౌ = తనమగఁడైనసముద్రుఁడు, విరసేసత్యాపి = లవణరసముగలవాఁడైనను, అపరాఙ్ముఖీ = వెనుకదిరుగనిముఖముగల, సరిత్ = నది, శక్యప్రతారణా - శక్య = సాధ్యమైన, ప్రతారణా = దాఁటునట్టిది, న=కాదు.

తా. సముద్రము క్షారము కలిగియుండినను దానికి పరాఙ్ముఖముకాక తీరము ననుసరించియుండు నీరముగల నదిని యెట్లు దాఁటుటకు శక్యముకాదో, అట్లే అనురాగముచే ననువర్తించుచు ఒకానొకవేళ తనమగఁడు అనురాగహీనుఁడైయుండినను తాను అపరాఙ్ముఖురాలు కాకయుండు పతివ్రతను మోసము చేయరాదు. వర్షాకాలమందు నిండుగా పాఱుచుండునదులను దాఁటరాదనియు పతివ్రతను మోసపుచ్చరాదనియు భావము. ౯౩

శ్లో. నిత్య ముత్కటదానానాం భద్రాణాం స్తంభ ముజ్ఝతామ్,

నృపాణాం చ ద్విపానాం చ పురస్స్తోత్రం నహి ప్రియమ్. ౫౮

వ్యా.—నిత్యమితి. నిత్య ముత్కటదానానాం నిత్యం ప్రత్యహం ఉత్కటం బహుళం దానం వితరణం యేషాం తే తథోక్తాః తేషాం స్తంభం గర్వం ఉజ్ఝతాం నిరహంకారిణాం అత ఏవ భద్రాణాం మంగళరూపిణాం నృపాణాం రాజ్ఞాం పురః అగ్రే స్తోత్రం అసౌ అనుగుణ ఇత్యేవం రూపం ప్రియం ప్రియకరం న భవతి - మహాత్మానో న స్తుతిం సహంత ఇతి భావః. నిత్యం కటం గండం ఉత్క్రాంతం ఉత్కటం అత్యాదయః క్రాంతాద్యర్థే ద్వితీయయేతి సమాసః. దానం మదో యేషాంతే తథోక్తాః తేషాం స్తంభం ఆలానం ఉజ్ఝతాం భద్రాణాం ద్విపానాం భద్రగజానాం పురః స్తోత్రం అసౌభద్రజాతిమహాగజ ఇత్యేవం రూపం ప్రియం న భవతి. కింతు యథార్థ భాష మిత్యర్థః.యద్వా పురః అగ్రే అంతే తోత్రం అంకుశాదికం ప్రియం న భవతి. హింసారూప త్వా దితి భావః.

టీ. నిత్యం = ఎల్లపుడును, ఉత్కటదానానాం—ఉత్కట = ఎక్కువైన= దానానాం = వితరణము (ఈవి) గలిగినట్టియు, స్తంభం = గర్వమును, ఉజ్ఝతాం, విడుచునట్టివారుగనుకనే, భద్రాణాం = కల్యాణస్వరూపముగల, నృపాణాం = రాజులకు, పురఃస్తోత్రం = ముఖస్తుతి, ప్రియం = ఇష్టమైనది, నహి = కాదు.

అర్థాంతరము. నిత్యం=ఎల్లపుడును, ఉత్కటదానానాం_ఉత్కట=గండస్థలము నతిక్రమించునట్టి, దానానాం = మదోదకముగల, స్తంభం = కట్టుకంభమును, ఉజ్ఝతాం = విడుచునట్టి, భద్రాణాం = భద్రజాతియందుఁబుట్టిన, గజానాం = ఏనుఁగుల యొక్క, పురః = ముంగల, స్తోత్రం = పొగడుట, ప్రియం = ఇష్టమైనది, నహి=కాదు. (అథవా) తోత్రం = అంకుశము, ప్రియం నహి = ఇష్టమైనది కాదు.

తా. యాచకుల కెల్లపుడు నిష్టార్థముల నిచ్చుచు గర్వములేనివారై కల్యాణస్వరూపులగురాజులకు, ముఖస్తుతి ప్రియమైనదికాదు. ''మహాసత్త్వోతిగమ్భీరః క్షమావానవికత్థనః' అని యుండుటచే ధీరోదాత్తు లగువారికి వికత్థనత్వము అనఁగా పొగడ్త ప్రియముకాదని భావము.

నిరంతరమును చెక్కులందు మదోదకమునుగార్చుచు నాలానములను వదలించుకొను భద్రజాతియేనుఁగులకు స్తోత్రముచేతకాని, లేక, తోత్రముచేతకాని, ప్రయోజనములేదు. ఏనుఁగులను సంతోషపఱచుటకై స్తుతించుట ప్రసిద్ధము. భద్రజాతియేనుఁగులు మదించినవిగనుక అంకుశమునకు లోఁబడదని భావము. ౫౮

శ్లో. శుచేర్యస్య ద్విజేన్ద్రస్య హృదయం హరిణాశ్రితమ్,
విరాజతి పదే విష్ణో రతిక్రమ్యాశుభాని సః. ౯౫

వ్యా.—శుచేరితి. శుచే శ్శుద్ధస్య ద్విజేంద్రస్య విప్రవర్యస్య హృదయం మనః హరిణా విష్ణునా ఆశ్రితం హరిధ్యానవ దిత్యర్థః. స పురుషః ఆశు శీఘ్రం అశుభాని సాంసారికాణి దుఃఖాని అతిక్రమ్య అతివాహ్య విష్ణో ర్వ్యాపకస్య పరమేశ్వరస్య పదే స్థానే అపునరావృత్తిలక్షణే విరాజతి-తత్సాదృశ్యం తత్సాయుజ్యం ప్రాప్నోతీత్యర్థః. 'మ న్మనా భవ మద్భక్తో మద్యాజీ మాం నమస్కురు, మా మే వైవ్యసి యుక్త్వైవ మాత్మానం మత్పరాయణ' ఇతి భగవద్వచనా దితి భావః.

అన్యోఽప్యర్థః. శుచే శ్శుద్ధవర్ణస్య. ని. 'శుక్ల శుభ్ర శుచి శ్వేతే' త్యమరః. యస్య ద్విజేంద్రస్య చంద్రమసః హృదయం మండలమధ్యం హరిణేన కురంగేణ ఆశ్రితం మధ్యే మృగాంకితం భవతి, స చంద్రమాః ఆశు శీఘ్రం భాని నక్షత్రాణి. ని. 'నక్షత్ర మృక్షం భం తారే' త్యమరః. అతిక్రమ్య స్వప్రకాశేన సంఛాద్య విష్ణోః పదే ఆకాశే. ని. 'వియ ద్విష్ణుపదం వాతు పుం స్యాకాశవిహాయసీ' ఇత్యమరః. విరాజతే ప్రకాశతే, నక్షత్రమధ్యే చంద్రమా ఏవ శోభత ఇత్యర్థః.

టీ. శుచేః=పరిశుద్ధుఁడైన, యస్య=ఏ, ద్విజేన్ద్రస్య = బ్రాహ్మణశ్రేష్ఠునియొక్క, హృదయం = మనస్సు, హరిణా = విష్ణువుచేత, ఆశ్రితం = ఆశ్రయింపఁబడియున్నదో, సః = ఆద్విజుఁడు, అశుభాని = దుఃఖములను, అతిక్రమ్య = దాఁటి, విష్ణోః = జగద్వ్యాపకుఁడైన ఈశ్వరునియొక్క, పదే=స్థానమందు, విరాజతి=వెల్గుచున్నాఁడు.

అర్థాంతరము. శుచేః = తెల్లనైన, యస్యద్విజేన్ద్రస్య = ఏచంద్రునియొక్క, హృదయం = బింబమధ్యభాగము, హరిణాశ్రితం - హరిణ = జింకచేత, ఆశ్రితం= పొందఁబడియున్నదో, సః = ఆచంద్రుఁడు, ఆశు = శీఘ్రముగా, భాని=నక్షత్రములను, అతిక్రమ్య = తనకాంతిచే నాచ్ఛాదించి, విష్ణోః = విష్ణువుయొక్క, పదే=స్థానమైన యాకాశమందు, విరాజతి = ప్రకాశించుచున్నాఁడు.

తా. ఏబ్రాహ్మణుఁడు పరిశుద్ధమైన తనమనస్సునందు సర్వవ్యాపకుఁడైన ఈశ్వరుని ధ్యానించుచున్నాఁడో, వాఁడు సంసారజనితదుఃఖములను విడిచి యీశ్వరస్థానమును బొందును.

తెల్లనైన బింబమధ్యమందు కురంగలాంఛనముగల చంద్రుఁడు తనకాంతిచేత చుక్కలవెల్గునుమాపి యాకసమున వెల్గుచున్నాఁడనియు నర్థము. ౯౫

శ్లో. దణ్డే చ కణ్టకాక్రాన్తే కోశే చ ప్రథితో నృపః,
నాలం జేతుం కువలయం మిత్త్రేఽప్యసతి పద్మవత్. ౯౬

వ్యా.—దండ ఇతి. నృపః రాజా కంటకేన రోమహర్షేణ ఆక్రాంతే వ్యాప్తే రణోత్సాహా దితి భావః. ని. 'సూచ్యగ్రే క్షుద్రశత్రౌ చ లోమహర్షే చ కంటక' ఇత్యమరః. దండే సైన్యే కోశే అర్థౌఘే ప్రథితోపి, భూయిష్ఠార్థఘసేనావానపీ త్యర్థః. ని. 'దండో యమే మానభేదే లగుడే యమసైన్యయోః' రితి విశ్వః. మిత్త్రే సుహృద్వర్గే అసతి అవిద్యమానే సతి కువలయం కుత్సితానాం సమూహం జేతుం నాలం సమర్థో న భవేత్, నానాశ్రయం ఉపయాతి జయశ్రీ రితి భావః. కథం? పద్మవత్ నలిన మివ. సోపి కంటకైః సూచ్యగ్రైః ఆక్రాంతే దండే నాళే ప్రథితోపి సూచ్యగ్రవ్యాప్తనాళవానపి కోశే కుట్మలే ప్రథితోపి కుట్మలితోపి మిత్త్రే సూర్యే అసతి అనుదితే సతి కువలయం ఉత్పలం జేతుం వికాసేనేతి శేషః. నాలం న సమర్థో భవతి. అనుదితే సతి రవౌ పద్మానా మవికాసా దితి భావః.

టీ. నృపః=రాజు, కణ్టకాక్రాన్తే - కణ్టక=పులకలచేత, ఆక్రాన్తే=వ్యాప్తమైన, దణ్డే = సైన్యమందును, కోశేచ=బండారమందును, ప్రథితః=విఖ్యాతికలవాఁడైనను, మిత్త్రే = స్నేహితుఁడు, అసతి = లేనివాఁడుకాఁగా, కువలయం = భూవలయమును, లేక కుత్సితులసమూహమును, జేతుం = జయించుటకు, కణ్టకాక్రాన్తే - కణ్టక = ముండ్లచేత, ఆక్రాన్తే=వ్యాప్తమైన, దణ్డే=తామరతీఁగెయందును, కోశేచ = మొగ్గయందును, ప్రథితః = ప్రసిద్ధమైనను, మిత్త్రే=సూర్యుఁడు, అసతి = లేకుండఁగా, కువలయం=నల్లకలువను, జేతుం=జయించుటకు, పద్మవత్=కమలమువలెనే, నాలం=సమర్థుఁడుకాఁడు.

తా. యుద్ధోత్సాహముచే రోమాంచముగల సైన్యమును ఎక్కువైన ద్రవ్యమును గలిగియున్నను సుహృత్సహాయములేనిరాజు, తీఁగయుం మొగ్గయుఁ గలిగియుండినను సూర్యోదయము లేకుండెనేని వికాససంపదచేత నల్లకలువనుజయించలేని తామరవలెనే భూవలయమునుగాని దుర్జనులసమూహమునుగాని జయించనేరఁడు.

"ఉపకారాదృతేఽప్యాశు మిత్త్రం శ్రేయసి తిష్ఠతి, మిత్త్రవాన్ సాధయ త్యర్థాన్దుస్సాధ్యాన్ సుధనాన్యపి" అని కామందకము. తన కుపకారమును జేయకున్నను మిత్త్రుఁడైనవాఁడు శుభమొనఁగూర్చుచుండునుగనుక, అట్టి మిత్త్రుఁడుగలవాఁడు సాధ్యములైన ప్రయోజనములను ధనములను సాధించుచున్నాఁడని భావము. ౯౭

శ్లో ద్విజ స్సుమనసో హిత్వా భృఙ్గవ ద్దానలిప్సయా,
ఆశ్రయ న్నృపమాతఙ్గాం స్త్రీసదే చ్ఛ్రుతినిషేధతః, ౯౮

వ్యా.—ద్విజ ఇతి. ద్విజో విప్రః కర్తా దానం పరిగ్రహః తస్య లిప్సయా లబ్ధు మిచ్ఛయా లభే స్సన్నంతా దప్రత్యయా దితి స్త్రియా మకారప్రత్యయే టాప్. సుమనసో దేవాన్. ని. 'సుపర్వాణ స్సుమనస' ఇత్యమరః. హిత్వా త్యక్త్వా నృపా రాజానః త ఏవ మాతంగాః చండాలాః. ని. 'చండాలప్లవమాతంగదివాకీర్త్యజనంగమా' ఇత్యమరః. తాన్ అథవా నృపా ఏవ మాతంగాః గజాః, ఐశ్వర్యమదవత్త్వా త్తేషా మితి భావః. తా నాశ్రయంత్సన్ సేవమానస్సన్ శ్రుతౌ వేదే నిషేధతో హేతోః సీదేత్ నశ్యేత్-స్వధర్మా చ్చ్యుతో భవతీత్యర్థః. 'నశ్వవృత్తిః కదా చ నేతి' నిషేధా దితి భావః. కథం? భృంగవత్ షట్పద ఇవ. సోపి దానలిప్సయా మదస్వాదేచ్ఛయా సుమనసః పుష్పాణి హిత్వా నృపమాతంగాన్ మహాగజాన్ ఆశ్రయన్ శ్రుత్యోః కర్ణయోః నిషేధతః తాడనాద్ధేతోః సీదేత్ మ్రియేతే త్యర్థః. న లోభా త్పరం శత్రుర స్తీతిభావః.

టీ. ద్విజః = బ్రాహ్మణుఁడు, దానలిప్సయా = దానమును పొందవలయుననెడి యాసచేత, సుమనసః = దేవతలను, హిత్వా = విడిచి, నృపమాతఙ్గాన్ = చండాలులవలె అధములైనరాజులను, అథవా, ఏనుఁగులవలె మదించినరాజులను, ఆశ్రయన్ = పొందినవాఁడై, శ్రుతి నిషేధతః - శ్రుతి = వేదమందు, నిషేధతః = కూడదనిచెప్పియుండుటచే, దానలిప్సయా = మదోదకాభిలాషచేత, సుమనసః = పుష్పములను, హిత్వా=విడిచి, నృపమాతఙ్గాన్ = రాజగజములను, ఆశ్రయన్=పొందినదియై, శ్రుతి నిషేధతః-శ్రుతి=వీనులయొక్క, నిషేధతః=తాడనములచేత, భృఙ్గవత్=తుమ్మెదవలెనే, సీదేత్=దుఃఖపడుచున్నాఁడు.

తా. పుష్పములందలి తేనెను గ్రోలుచుండెడి తుమ్మెదలు మిక్కిలి యాసకొంది పుష్పములనువిడిచి యేనుఁగుల మదము నాస్వాదించవలయుననిపోయి వానియొక్క వీనుల దెబ్బలచే దుఃఖించునట్లు, యాచకుఁడైన బ్రాహ్మణుఁడు దేవతల నారాధించుటమాని మత్తులైన రాజులనాశ్రయించి వారిచేనేలాభమునుపొందక వేదనిషిద్ధమైన యాచావృత్తినాచరించుటచే స్వధర్మభ్రష్టుఁడై నశించుచున్నాఁడు. ౯౭

శ్లో. స్వపక్ష మవధూన్వన్తః పరానాశు విశన్తి యే,
గుణోజ్ఝితత్వా త్తేభ్యోఽపి చ్యవన్తేతే శరా ఇవ. ౯౮

వ్యా.—స్వపక్షమితి. యే పురుషాః స్వకీయం పక్షం బంధ్వాదిజనం అవధూన్వంతః త్యజంత స్సంతః పరా నన్యా నాశు విశంతి తత్పక్షా భవంతి తే పురుషాః గుణోజ్ఝితత్వాత్ నిర్గుణస్వభావత్వాత్ తేభ్యోపి చ్యవంతే చ్యుతా భవంతి. నిర్గుణా

సేతాః తేపి న పక్షీకుర్వంతీ త్యర్థః. కథం? శరాఇవ బాణా ఇవ. తే గుణాత్ మౌర్వ్యాః ఉజ్ఝితత్వా ద్ధేతోః. ని. 'మౌర్వ్యాం ద్రవ్యాశ్రితే సత్వశుక్లసంధాదికే గుణ' ఇత్యమరః. స్వేషాం పక్షం గరుతం అవధూన్వంత శ్చాలయంతః. ని. 'పక్షః పార్శ్వ గరుత్సాధ్యసహాయబలభిత్తి' ష్విత్యమరః. తే తథోక్తాస్సంతః పరాన్ లక్ష్యాణి ఆశు విశంతి తేభ్యో లక్ష్యేభ్యోపి చ్యవంతే లక్ష్యాణ్యా ప్యతిగచ్ఛంతీ త్యర్థః. ధన్వినాం హస్త లాఘవస్య తాదృ గ్విధత్వా దితి భావః.

టీ. యే = ఏపురుషులు, శరాఇవ = బాణములవలె, స్వపక్షం = తమబంధు జనమును - తమ ప్రక్కలను, అవధూన్వన్తః = విడిచినవారై-కదలించినవియై, పరాన్ =ఇతరులను - శత్రువులను, విశన్తి=చేరుచున్నారో - పొందుచున్నవో, తే = ఆపురుషులు=ఆబాణములు, గుణోజ్ఝితత్వాత్ = శీలమును విడుచుటవలనను-అల్లె త్రాళ్ళను విడుచుటవలనను, తేభ్యోఽపి=ఆయితరుల వలననుండియు - ఆశత్రువులవలన నుండి యు, చ్యవన్తే = విడువఁబడుచున్నారు-జాఱుచున్నవి.

తా. ఏపురుషులు తమపరమైన బంధుజనమునువిడిచి యితరులను చేరుచున్నారో వారు గుణచ్యుతులగుటచే తమప్రక్కలను వదలించుచు విలుకాని వింటియల్లెత్రాటి నుండి వెడలి శత్రువులందాఁకి, మరల అందుండి జాఱుచున్నయమ్ములవలె, తమతోఁచేరినయితరులవలననుండియు విడువఁబడుచున్నారు. ౯౫

శ్లో. భువనోత్తరకుల్యానాం భోగే ష్వవ్యభిచారిణామ్,
కేదారాణాం ప్రకృష్టానాం న తృప్యన్తి కుటుమ్బినః ౯౬

వ్యా.—భువనేతి. కే వా కుటుంబినో గృహిణః భువనం జగత్ తత్ర ఉత్తరం అతిశయితం తత్కులం తత్ర జాతాః భువనోత్తరకుల్యాః తత్ర జాత ఇతి యత్ప్రత్యయః తేషాం అత ఏవ అవ్యభిచారిణాం పతివ్రతానాం అతః ప్రకృష్టానాం దారాణాం కుటుంబినీనాం. ని. 'అథ పుం భూమ్ని దారా స్స్యాత్తు కుటుంబినీ' త్యమరః. భోగే అనుభవవిషయే న తృప్యంతి నతృప్తాభవన్తి సద్భార్యావత్తాయా స్సుఖహేతుత్వా దితి భావః. తృప్యతేః దైవాదికా త్కర్తరి లట్.

అన్యోఽప్యర్థః. భువనోత్తరాః పూర్ణ జలాః కుల్యాః కృత్రిమసరితః యేషాం తే తథోక్తాః. ని. 'కుల్యాల్పాకృత్రిమాసరిత్, జీవనంభువన' మితి చామరః. తేషాం అత ఏవ అవ్యభిచారిణాం నిరంతరసస్యో త్పత్తిమతామిత్యర్థః. కుతః? ప్రకృష్టానాం ప్రకర్షేణ హలముఖై ర్విదారితానాం కేదారాణాం క్షేత్రాణాం భోగే కేపి కుటుంబినః న తృప్యంతి అలం బుద్ధి ర్నజాయత ఇత్యర్థః.

టీ. కే = ఏ, కుటుంబినః = గృహస్థులు, భువనోత్తర కుల్యానాం - భువన = లోకమందు, ఉత్తర = అతిశయమైన, కుల్యానాం = వంశమందు పుట్టినట్టివారు గనుకనే, అవ్యభిచారిణాం = పతివ్రతలైనట్టి, ప్రకృష్టానాం = ఉత్తమలైన, దారాణాం=భార్యలయొక్క, భోగే = అనుభవవిషయమందు, నతృప్యన్తి=తృప్తులుకారా? అనఁగా అగుదురు.

అర్థాంతరము. భువనోత్తర కుల్యానాం - భువన=నీటిచేత, ఉత్తర=అతిశయమైన, కుల్యానాం=కాలువలు కలిగినవిగనుకనే, అవ్యభిచారిణాం=ఎల్లప్పుడుపండుచుండెడి, ప్రకృష్టానాం=చక్కఁగా దుక్కిచేయఁబడినట్టి, కేదారాణాం=వరిపొలములయొక్క, భోగే=అనుభవమందు, కుటుమ్బినః=గృహస్థులు, నతృప్యన్తి=తృప్తిని బొందరా-అనఁగా పొందుచున్నారనుట.

తా. ఎప్పుడు నెడతెగక నీళ్ళుపాఱుచునుండు కాలువలుగలిగి చక్కఁగా దున్నుటచేత మిక్కుటముగా పండుచునుండు వరిపొలముల ననుభవించు సంసారు లేలాగున సంతుష్టులగుచున్నారో, ఆలాగున మంచివంశమందు జనియించి పతివ్రత లగుటచే నత్యుత్తమలని పేరువడిసిన భార్యలయొక్క భోగమందు గృహస్థులు తృప్తినిఁ బొందుచున్నారు.

శ్లో. భూపాలః కరవాలశ్చ యోగే క్షేమేచ సప్రభుః,
యః ప్రసన్నముఖో ముక్తకోశః ప్రత్యర్థిదానకృత్. ౧౦౦

వ్యా.—భూపాలఇతి. యో భూపాలః రాజా ప్రసన్నముఖః వితరణోత్సాహాదితి శేషః. అత ఏవ ముక్తకోశః త్యక్తధనాఘస్సన్ ప్రత్యర్థినో యాచకజనాన్ ప్రతి ప్రత్యర్థి లక్షణే నాభిప్రతీ ఆభిముఖ్య ఇత్యవ్యయీభావః. దానం వితరణం కరోతీతి దానకృత్ భవతి. స భూపాల ఏవ ప్రజానాం యోగే క్షేమే చ అలబ్ధస్య లాభో యోగః లబ్ధస్య పరిపాలనం క్షేమం తత్ర ప్రభు స్సమర్థ స్స్యాత్. కరవాలః కృపాణః. ని. 'కరవాలః కృపాణవ' దిత్యమరః. ప్రసన్నముఖః శాణోల్లీఢతయా శుభ్రాగ్రః ముక్తకోశః త్యక్తపిధానస్సన్ ప్రత్యర్థినాం శత్రూణాం. ని. 'అరాతి ప్రత్యర్థిపరిపంథిన' ఇత్యమరః. దానం విదారణం కరోతీతి స తథోక్తః భవతి స ఏవ కరవాలః ప్రజానాం యోగే చ క్షేమే చ ప్రభుః రక్షణవాం స్స్యాత్.

టీ. యః=ఏ, భూపాలః=రాజు, ప్రసన్నముఖః=ప్రసాదముతోఁకూడిన ముఖము కలవాఁడగుటచే, ముక్తకోశః-ముక్త=విడువఁబడిన, కోశః=ధనసముదాయముగలవాఁడై, ప్రత్యర్థిదానకృత్-ప్రత్యర్థి=యాచకులనుగూర్చి, దానకృత్=దానముచేయువాఁడగు

న్నాఁడో, సః=వాఁడు, యోగే=ప్రజలయొక్క అలబ్ధలాభమందును, క్షేమేచ=లబ్ధపరిపాలనమునందును, ప్రభుః=సమర్థుఁడు అగుచున్నాఁడు.

అర్థాంతరము. యః=ఏ, కరవాలః=ఖడ్గము, ప్రసన్నముఖః=నిర్మలమైన వాఁడి గలిగినదియు, ముక్తకోశః=ఒరనుండి విడువఁబడినదియునై, ప్రత్యర్థిదానకృత్-ప్రత్యర్థి=శత్రువుల, దాన=ఖండనమును, కృత్=జేయునదియో, సః=ఆఖడ్గము, యోగే=ప్రజలయోగమునందును, క్షేమే=క్షేమమందును, ప్రభుః=సమర్థమైనదియగును.

తా. ఏరాజు ఈవిచేఁగలిగిన సంతోషమును ముఖమందుఁ గనఁబఱచుచు తన ద్రవ్యమును యాచకుల కొసంగుచు నున్నవాఁడో అట్టిరాజు ప్రజలయోగక్షేమములందు సమర్థుఁడగుచున్నాఁడు.

ఏఖడ్గము సానవేయఁబడినదగుటచేత వాఁడిగలిగినధారగలదియై యొరనుండివెలువడి శత్రువులను ఖండించుచున్నదో, అట్టిఖడ్గమే ప్రజలయోగక్షేమములను ఘటింపఁజేసి రక్షించును. శౌర్యౌదార్యములుగల రాజే ప్రజాపాలకుఁడని భావము. ౧౦౦

శ్లో. అజన్యకమ్పా శ్శూరా యే నిత్య మ ప్యపరాఙ్ముఖాః,
దర్శయ న్త్యపరాఙ్గం న పరేభ్య శ్చిత్రరూపవత్. ౧౦౧

వ్యా.—అజన్యకంపా ఇతి. అజన్యకంపాః యుద్ధభయరహితాః. ని. 'యుద్ధమాయోధనంజన్య' మిత్యమరః. అత ఏవ నిత్య మపి రణసమయే అపరాఙ్ముఖాః రణాభిముఖా ఇత్యర్థః. యే శూరా స్సంతితే పరేభ్య శ్శత్రుభ్యః అపరాంగం పాశ్చాత్యకాయం పృష్ఠ మితి యావత్ న దర్శయంతి యుద్ధే పలాయనస్య నిషిద్ధత్వా దితి భావః. కథం?చిత్రరూపవత్ ఆలేఖ్యగతం రూప మివ. ని. 'ఆలేఖ్యాశ్చర్యయో శ్చిత్ర' మిత్యమరః. త దపి అజన్యో జనయితు మశక్యః కంపో యస్య తత్ అచేతనత్వా దితి భావః 'హలోర్ణ్యత్' ఇతి ణ్యత్ప్రత్యయః, అవిష్ణుక్వసురంజ్యోతి వమంతా శ్చేతి మిత్సం జ్ఞాయాం మితాం హ్రస్వ ఇతి హ్రస్వత్వం నిత్య మపి అపరాఙ్ముఖం అప్రాప్యపరాఙ్ముఖం అచేతనత్వ మేవ హేతుః త త్తథా భూతం సత్ పరేభ్యః అన్యేభ్యః చరమాంగం న దర్శయతీతి త త్తస్య స్వాభావిక మిత్యర్థః.

టీ. అజన్యకమ్పాః=జన్యకంపములేని, అనఁగా యుద్ధములవలనఁగలిగిన భయములేనివారుగనుకనే, నిత్యం=ఎల్లప్పుడును, అపరాఙ్ముఖాః = పోరునకు వెనుదీయనట్టివారు, యే=ఎవరో, తే శూరాః=ఆశూరులు, అజన్యకమ్పాః-అజన్య = పుట్టింపఁగూడనట్టి, కమ్పాః=చలనములుగల, నిత్యమపి=ఎల్లప్పుడును, అపరాఙ్ముఖాః=చిత్రములగుటచే వెనుకకుదిరుగనట్టి, చిత్రరూపవత్=ఆలేఖ్యప్రతిమలవలె, పరేభ్యః=ఇతరులకు, శత్రువులకు, అపరాఙ్గం=వీపును, న దర్శయన్తి=చూపరు,

తా. కదలించుటకుఁ గూడనవియై ఎల్లపుడు వెనుకకు దిరుగకనుండు గోడ మొదలగువానియందు వ్రాయఁబడిన చిత్తరువు లెవ్విధమున నితరులకు వెన్నుజూపవో ఆవ్విధముననే శూరులగువారు జన్యమనఁగా యుద్ధమందు భయములేనివారై ఎపుడును పిరికితనముచే నోడి వెనుదీయనివారై తమశత్రువులకు వెన్నుచూపరు. ౧౦౧

శ్లో. నౌశ్చ దుర్జనజిహ్వా చ ప్రతికూలం ప్రసారిణీ,
ప్రతారణాయ లోకానాం దారుణా కేన నిర్మితా. ౧౦౨

వ్యా.—నౌరితి. నోద్యతే ప్రేర్యత ఇతి నౌః తరణిః. సూ. 'గ్లానుదిభ్యాం డౌరిత్యౌణాదికోడౌ ప్రత్యయః. ని 'స్త్రియాం నౌ స్తరణి స్తరి' రిత్యమరః. సాపి కూలం రోధః ప్రతి లక్షీకృత్య ప్రసార్యత ఇతి ప్రసారిణీ సరతే ర్ణ్యంతాత్కర్మణి ల్యుట్ప్రత్యయః. తథా విధా సతీ లోకానాం జనానాం ప్రతారణాయ ప్రకర్షేణ తారయితుం తుమర్థాచ్చ భావవచనాదితి చతుర్థీ-లోకానామితి కర్మణి షష్ఠీ-కేన దారుణా కాష్ఠేన కరణేన నిర్మితా సృష్టా. దుర్జనజిహ్వాఽపి ప్రతికూల మననుకూలం యథా తథా ప్రసారిణీ. వక్రోక్తిపరేత్యర్థః.అత ఏవ దారుణా భీషణా భయావహేత్యర్థః. ని. 'దారుణం భీషణం భీష్మ' మిత్యమరః. లోకానాం సాధుజనానాం ప్రతారణాయ వంచనాయ 'వంచనం తు ప్రతారణ' మిత్యమరః-కేనవా సాధనేన కేనవా బ్రహ్మణా వా నిర్మితా సృష్టా.

టీ. నౌః=ఓడ, కూలంప్రతి=గట్టునుగూర్చి, ప్రసారిణీ=సాగునదియై, లోకానాం=జనులను, ప్రతారణాయ=తరింపచేయుటకొఱకు, కేన=ఎట్టి, దారుణా=కట్టెచేత, నిర్మితా=చేయఁబడెను.

అర్థాంతరము. దుర్జనజిహ్వాచ-దుర్జన=దుష్టుల, జిహ్వాచ=నాలుకయుం, ప్రతికూలం=అనుకూలముకానట్లుగా, ప్రసారిణీ=ప్రవర్తించునదిగనుకనే, దారుణా=భయంకరమై, లోకానాం=సాధుజనులయొక్క, ప్రతారణాయ=మోసముకొఱకు, కేన=ఏసాధనముచేత, అథవా, కేన=ఏబ్రహ్మచేత, నిర్మితా=సృష్టింపఁబడెనో.

తా. ప్రతికూలముగా ప్రసారణము గలదియై జనుల ప్రతారణము కొఱకునైన యోడయుం, దుష్టుల నాలుకయుం నేబ్రహ్మచే నిర్మింపఁబడెనో అని యర్థము. ౧౦౨

శ్లో. భుఙ్క్తే యస్య సదాభూరి జీవనం బాడబ శ్శుచిః,
నదీనః సప్రభుర్నిత్యం దుర్గ్లహ్యా మశ్నుతే దశామ్. ౧౦౩

వ్యా.—భుఙ్క్త ఇతి. శుచిశ్శుద్ధః బాడబః బ్రాహ్మణః. ని. 'ద్విజాత్యగ్రజన్మ భూదేవబాడబా' ఇత్యమరః. సదా యస్య పురుషస్య భూరి ప్రబలం జీవనం జీవన

హేతుం ధనాదికం అథవా జీవయతి ప్రాణినమితి జీవనశబ్దేన ధనాదికముచ్యతే. తత్కర్మభూతం భుంక్తే అనుభవతి. దీనో లుబ్ధో న భవతీత్యదీనః ఉదార ఇత్యర్థః. అథవా దీనో దరిద్రో న భవతీతి నదీనస్సమృద్ధః. అత్ర నఞర్థస్య నశబ్దస్య సుప్సుపేతి సమాసః. ప్రభుస్సపురుషః నిత్యాం అనశ్వరీం దుర్లంఘ్యాం లంఘయితుమశక్యాం అనుభవనీయామిత్యర్థః. దశాం రాజత్వాద్యవస్థాం అశ్నుతే ప్రాప్నోతి. పాత్రవ్యయస్య శ్రేయోహేతుత్వాదితి భావః. దుర్లంఘ్యామిత్యత్ర శకిలిఙ్చేతి శక్యార్థే కృత్యప్రత్యయః.

అన్యోఽప్యర్థః. బడబాయా అయం బాడబః-తస్యేదమిత్యణ్-శుచిః అగ్నిః-బడబాగ్నిరిత్యర్థః. సదా యస్య సముద్రస్య భూరి జీవనం జలం భుఙ్క్తే పిబతి ప్రభవతి ప్రకృష్టో భవతీతి ప్రభుః నదీనాం గంగాదీనాం ఇనః ప్రభుః పతిః సముద్రః నిత్యాం అక్షయ్యాం దుర్లంఘ్యాం దుస్తరాం దశాం అశ్నుతే. బడబాగ్నినా హీయమానోఽపి సింధురాజో న హీయత ఇత్యర్థః.

టీ. శుచిః=పరిశుద్ధుఁడైన, బాడబః=బ్రాహ్మణుఁడు, సదా=ఎల్లపుడును, యస్య=ఏపురుషునియొక్క, భూరి=హెచ్చైన, జీవనం=బ్రతుకునకుఁగారణమైన ధనము మొదలగుదానిని, భుఙ్క్తే=అనుభవించుచున్నాఁడో, నదీనః=దీనుఁడు కానియట్టి, అనఁగా నీఁగి కలవాఁడైన, అథవా, దరిద్రుఁడు కానియట్టి, సః ప్రభుః=ఆపురుషుఁడు, నిత్యాం=నాశములేనియట్టి, దుర్లఙ్ఘ్యాం=అవశ్యమనుభవింపఁదగినట్టి, దశాం=ప్రభుత్వాద్యవస్థను, అశ్నుతే=పొందుచున్నాఁడు.

అర్థాంతరము. బాడబః=బాడబమనియెడి, శుచిః=అగ్ని, సదా = ఎప్పుడును, యస్య=ఏసముద్రముయొక్క, భూరి = అధికమైన, జీవనం = నీరును, భుఙ్క్తే=త్రాగుచున్నారో, ప్రభుః=శ్రేష్ఠుఁడైన, నదీనః-నదీ=వాకలకు, ఇనః=రాజైన, సః=ఆసముద్రుఁడు, నిత్యాం=అక్షయమైనట్టి, దుర్లఙ్ఘ్యాం = దాఁటఁగూడనట్టి, దశాం = రీతిని, అశ్నుతే = పొందుచున్నాఁడు.

తా. బడబాగ్నిచే నిత్యమును పానముచేయఁబడినను సముద్ర మేలాగు క్షయింపక మిక్కిలివిస్తారమై దాఁటుటకు గూడనిదియైయున్నదో, అలాగుననే సత్పాత్రమైన బ్రాహ్మణునకు ధనము మొదలగు వానిని దానం బొసంగినపురుషుండు నిరంతరైశ్వర్యమనుభవించుచు ప్రభుత్వావస్థను బొందుచున్నాఁడు.

శ్లో. శక్తశ్శబ్ద ఇవైకస్స్యాత్సాధు శ్రుతిపథే స్థితః,
సదర్థ్యాహారపూర్ణస్య స్వార్థస్య ప్రతిపాదనే. ౧౦౪

వ్యా.—శక్త ఇతి. సత్సు సజ్జనేషు అధ్యాహారః వృద్ధ్యర్థం ప్రదానం తేనపూర్ణస్య వివృద్ధస్యస్వార్థస్య స్వధనస్య ప్రతిపాదనే వితరణే అర్థిసాత్కరణే. ని. 'విశ్రాణనం వితరణం స్పర్శనం ప్రతిపాదన' మిత్యమరః. శక్తస్సమర్థః ఏకః పురుషస్సాధూనాం శ్రుతిపథే స్థితస్స్యాత్ సజ్జనైః శ్రోతవ్యో భవేదిత్యర్థః. యద్వా సాధుశ్రుతిపథే వైదికాచారమార్గే స్థితస్స్యాత్. కథం? శబ్ద ఇవ సుప్తిఙంతశబ్దరూపమివసతాం విద్యమానానామేవశబ్దానాం అధ్యాహారేణ సంబంధేన పూర్ణస్య అన్యనిరపేక్షస్య స్వార్థస్య స్వాభిధేయస్య ప్రతిపాదనే శక్తః స తథావిధస్సన్ సాధూనాం విదుషాం శ్రుతిపథే స్థితస్స్యాత్. విద్వద్భిరాకర్ణనీయో భవేదిత్యర్థః. అథవా శ్రూయంత ఇతి శ్రుతయశ్శబ్దాః సాధుశ్రుతీనాం సచ్ఛబ్దానాం పంథాః సాధుశ్రుతిపథః-పథో విభాషేత్యచ్ సమాసాంతః-సచ్ఛబ్దమార్గస్తత్ర స్థితస్స్యాత్. సచ్ఛబ్దేషు గణనీయో భవేదిత్యర్థః.

టీ. సదధ్యాహార పూర్ణస్య - సత్ = సత్పురుషులందు, అధ్యాహార = వృద్ధి కొఱ కిచ్చుటచేత, పూర్ణస్య = నిండినట్టి, స్వార్థస్య=తనధనముయొక్క, ప్రతిపాదనే=దానమందు, శక్తః = సమర్థుఁడైన, ఏకః = ఒకపురుషుఁడు, సాధుశ్రుతిపథే - సాధు=సత్పురుషులయొక్క, శ్రుతిపథే = శ్రవణమార్గమందు, అథవా, సాధుశ్రుతిపథే=సద్వైదికమార్గమందు, స్థితః = ఉండువాఁడై, సదధ్యాహారపూర్ణస్య - సత్ = ఉండెడి, అధ్యాహార=సంబంధముచేత, పూర్ణస్య=సంపూర్ణమైన, స్వార్థస్య = తనశబ్దార్థముయొక్క, ప్రతిపాదనే = నిరూపణమందు, శక్తః = సమర్థమైనట్టి, సాధుశ్రుతిపథే = సత్పురుషుల శ్రవణమార్గమందు, అథవా, సచ్ఛబ్దమార్గమందు, స్థితః = ఉండెడి, శబ్దఇవ=సుబన్తతిఙన్త శబ్దరూపములవలె, స్యాత్ =అగుచున్నాఁడు.

తా. కొఱవడియుండు అర్థమును పూర్తిచేయుటకై ఎక్కువపదమును దెచ్చుకొనుట కధ్యాహారమని పేరు. అట్టి యధ్యాహారముండుటచే పూర్తియై స్వాభిధాననిరూపణమందు సమర్థమై విద్వాంసులచే వినుటకు యోగ్యమైన శబ్దరూపమువలెనే యొకానొక పురుషుఁడు వృద్ధికొఱకై సజ్జనులం దుంపఁబడిన తనద్రవ్యమును దానమందు వ్యయము చేయుచు సత్పురుషులందు ప్రఖ్యాతిగలవాఁడై యుండును.

"శ్రు. దానం యజ్ఞానాం వరూథం దక్షిణాలోకే దాతరగ్ం సర్వభూతాన్యుపజీవన్తి। దానేనారాతీరపానుదన్తదానేన ద్విషన్తో మిత్రా భవన్తి దానే సర్వం ప్రతిష్ఠితం తస్మాద్దానం పరమం వదన్తి." అనుశ్రుతివాక్యమువలన పురుషుఁడు, కీర్తిమంతుఁడు కావలయునని భావము. ౧౦౪

శ్లో. మహాం త్స ఏవ పురుషో యస్య సత్యానురోధినః,
ఆక్షిప్త పారిజాతేన బాహునా రక్ష్యతే జగత్. ౧౦౫

వ్యా.—మహానితి. తథ్యం యథార్థభాషణం అనురుణద్ధి అనుసరతీతి సత్యానురోధీ. ని. 'సత్యం తథ్యమృతం సమ్యగనురోధోఽనువర్తన' మితి చామరః. తస్య యస్య పురుషస్య ఆక్షిప్తపారిజాతేన ఆక్షిప్తా నిపాతితాః కిం యుక్తిధర్మైర్వాలమితి నిరస్తాః పరిజాతా ఏవ పారిజాతాః భృత్యా స్వార్థేఽణ్ ప్రత్యయః. ని. 'పరాచితాపరాస్కందపారిజాతపరేధితా' ఇత్యమరః. ఆక్షిప్తాః పారిజాతాః యేన స తథోక్తః తేన బాహునా బాహుబలేన-యద్వా ఆక్షిప్తపారిజాతేన స్వౌదార్యాక్షిప్త భూతదేవద్రుమేణ బాహునా జగత్ రక్ష్యతే పాల్యతే. స పురుషః మహాస్స్వరుష ఏవ మహావిష్ణుసదృశ ఏవ. అన్యేన దుష్కరత్వాదస్యేతి భావః.

అన్యోఽప్యర్థః. సత్యా సత్యభామా-శబ్దైకదేశేన శబ్దగ్రహణమ్. భీమో భీమసేన ఇతి వత్. తాం ప్రణయకుపితాం అనురుణద్ధి ప్రణయవచనాదిభిరనుసరతీతి స తథోక్తః తస్య యస్య వాసుదేవస్య ఆక్షిప్తః ఉన్మూలితః పారిజాతః దేవతరుః యేన స తథోక్తేన బాహునా కరణేన జగద్రక్ష్యతే. స ప్రసిద్ధః పూర్ణత్వాత్ పురిశయనాద్వా పురుషః వాసుదేవో మహాన్ అచింత్యమహిమేతియావత్. పారిజాతోన్మూలనాదేరన్యైర్దుష్కరత్వాదితిభావః. అత్ర వాసుదేవకీర్తనేన కావ్యాంతే మంగళాచారః కృత ఇత్యనుసంధేయమ్. 'మంగళాచారయుక్తానాం వినిపాతో న విద్యత' ఇతి శ్రుతేః. అత్రాదౌ త్రయీత్యాదినా భగవద్వర్ణనరూపో మంగళాచారః కృతః. మధ్యే తు స్వస్థానాదపరోప్యేత్యాదినా అంతేత్వనేన శ్లోకేనేతి వివేకః.

ఇతి శ్రీభగవన్మాహేశ్వరస్య రేవణారాధ్యస్య సూనునా నాగనార్యేణ విరచితా కవిరాక్షసశ్లోకశతకటీకా శ్లిష్టార్థదీపికా సమాఖ్యా సమాప్తా.

సాక్షరేషు భవ తీహ జగత్యాం సర్వ ఏవ హృది మత్సరయుక్తః,
సాక్షరం కవిజనేషు య దేనం లోక ఏవ కవిరాక్షస మాహ.

కవిరాక్షసీయం సమాప్తమ్.

---

టీ. సత్యానురోధినః-సత్య=యథార్థభాషణమును, అనురోధినః = అనుసరించియుండెడి, యస్య=ఏపురుషునియొక్క, ఆక్షిప్తపారిజాతేన-ఆక్షిప్త=తనయీవిచేనిరాకరింపఁబడిన, పారిజాతేన=కల్పవృక్షముగల, లేక, ఆక్షిప్త=తిరస్కరింపఁబడిన, పారిజా

తేన=భృత్యులుగల, బాహునా=భుజబలముచేత, అనఁగా అసహాయశూరత్వముచేత, జగత్=లోకము, రక్ష్యతే = పాలింపఁబడుచున్నదో; సః = అట్టి, పురుషఏవ = పురుషుఁడే, మహాక్=శ్రేష్ఠుఁడు.

అర్థాంతరము. సత్యానురోధినః-సత్యా=సత్యభామను, అనురోధినః=అనుసరించుచున్న, యస్య=ఏ శ్రీకృష్ణునియొక్క, ఆక్షిప్తపారిజాతేన-ఆక్షిప్త=పెరికి వేయఁబడినట్టి, పారిజాతేన = పారిజాతవృక్షముకలిగినట్టి, బాహునా = భుజముచేత, జగత్= లోకము, రక్ష్యతే=పాలింపఁబడుచున్నదో, సః=అట్టి, పురుషఃఏవ=పురుషోత్తముఁడైన శ్రీకృష్ణమూర్తియే, మహాక్=గొప్పదేవుఁడు.

తా. సత్యము విడువక భూభారమును తనభృత్యులగు రాజపురుషులం దుంచక తనబాహుబలముచేతనే భూపరిపాలనముచేయు పురుషుఁడే హెచ్చైనవాఁడనియు, రుక్మిణీదేవికి పారిజాతపుష్పమిచ్చుటచే అసూయాపరవశ యగుసత్యభామచే ప్రార్థింపఁబడినవాఁడై ఇంద్రలోకముననున్న పారిజాతవృక్షమునే తెచ్చి సత్యభామ గృహమందు నాటి కంసాదిదుష్టులనడంచిలోకములనుపాలించెడి శ్రీకృష్ణమూర్తియొక్కఁడే దేవాదిదేవుఁడు.

కావ్యముయొక్క ఆదిమధ్యాంతములందు మంగళంబాచరించుట శిష్టాచారంబుగాన, నీగ్రంథమందు ప్రారంభమున "గుణదోషౌ బుధోగృహ్ణక్" అను శ్లోకమున పరమేశ్వర గుణవర్ణనరూపమైన మంగళమును, మధ్యమందు 'స్వస్థానాదపరోప్య" అను మొదలగువానిచేతను, తుదియం దీశ్లోకముచేతను మంగళము నాచరించి యున్నాఁడు. సంస్కృతవ్యాఖ్యయందు "అత్రాదౌ త్రయ్యాత్యాదినా భగవద్వర్ణ నరూపో మఙ్గళాచారః కృతః" అని యుండుటచే నీగ్రంథమునకు ముఖమందు వేఱొకశ్లోక ముండవఽ యునని తోఁచుచున్నది.

శ్లో. సాక్షరా విపరీతాశ్చేత్ రాక్షసా ఏవ కేవలం,
కవిరాక్షస ఏవాయం కవిరాక్షసకృత్యతః.

ఇది శ్రీ శ్రీనివాసపుర సుబ్బరాయార్యపుత్ర లోకనాథకవి
విరచితంబైన కవిరాక్షసీయాంధ్రవ్యాఖ్యానము

సంపూర్ణము.

---

చెన్నపురి: 'వావిళ్ల' ప్రెస్సున ముద్రితము.—1926.